بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
Qadian

www.akhbarbadr.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **10**
సంచిక : **33**
వార్షిక చందా 600/-రూ॥

**14 ఆగష్టు 2025 క్రీ, శ. - 14 జహూర్ 1404 హి, శ.**
**19 సఫర్ 1447 హి,ఖ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయం సాధనాలను నమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

ھُوَ الَّذِیۡ جَعَلَ لَکُمُ الَّیۡلَ
لِتَسۡکُنُوۡا فِیۡہِ وَالنَّہَارَ مُبۡصِرًا ؕ
اِنَّ فِیۡ ذٰلِکَ لَاٰیٰتٍ لِّقَوۡمٍ یَّسۡمَعُوۡنَ

(سورۃ یونس، آیت68)

**అనువాదం:** మీరు విశ్రాంతి పొందుటకు రాత్రిని చేసినవాడే అతడు. పగులును ప్రకాశింప జేయునట్టిది చేసెను. (మాటలు) విను వారి కొరకు దీనిలో నిశ్చయముగా వలు సంకేతములు ఉన్నవి.

**(యూనూస్: 68)**

**ఓ ప్రియులారా! ధర్మము మరియు ధార్మిక లక్ష్యయాల కొరకు సేవ చేయు సమయమిది. ఈ అవకాశాన్ని అదృష్టంగా భావించండి. ఇలాంటి అవకాశం మరల ఎన్నడు లభించదు. కావున జకాత్ చెల్లించువారు తప్పకుండా ఇక్కడికి జకాత్‌ను పంపించగలరు. ప్రతి వ్యక్తి తన వృధా ఖర్చులను తగ్గించుకొని, పొదుపుగాబడిన ధనమును దైవ మార్గంలో ఖర్చు చేయండి.**

---

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

ఈ ఉపదేశాలన్నింటిని మేమిక్కడ వ్రాయడానికి గల కారణం ఏమిటనగా, మన జమాఅత్ దైవభీతిలో చాలా అభివృద్ధి చెందాలి. ఈ భూమండలంపై ఆవహిస్తున్న దైవాగ్రహం వారి వరకు చేరకుండా ఉండాలి. తావూన్ వ్యాపిస్తున్న ఈ రోజులలో వారు రక్షించబడాలి. నిజమైన ధార్మికత (నిజమైన ధార్మికత చాలా తక్కువగా ఉన్నది) దేవున్ని సంతృప్తి పరుస్తుంది. సంపూర్ణ విశ్వాసిని దేవుడు సాధారణముగా కాకుండా ఒక సంకేత రూపంలో కాపాడుతాడు. ప్రతి మోసగాడు, అజ్ఞానుడు తనకు తాను ధార్మికుడనని ప్రకటించుకుంటాడు. కాని దేవుని సంకేతాల ద్వారా నిష్టాపరుడని నిరూపించ బడినవాడే అసలైన ధార్మికుడు. నేను దేవున్ని ప్రేమిస్తున్నాను అని ప్రతి ఒక్కరు చెప్పుకోగలరు. కాని ఎవరి ప్రేమను గూర్చి ఆకాశం సాక్ష్యం ఇస్తుందో వారే ప్రేమించు వారగుదురు. తమదే అసలైన మతమని ప్రతి ఒక్కరు వాదించగలరు. కాని ఈ ప్రపంచంలోనే ఒక తేజస్సును అనుగ్రహించునది నిజమైన మతం. తనకు మోక్షం లభిస్తుందని ప్రతి ఒక్కరు భావించవచ్చును. కాని ఈ ప్రపంచంలోనే మోక్షపు తేజస్సును దర్శించుకున్నవారే అసలైన మోక్షపరులు. కావున మీరు దేవున్ని ప్రేమించుటకు ప్రయత్నించుము. తద్వారా మీరు అన్ని రకాల ఆపదల నుండి కాపాడబడుతారు. నిజమైన విశ్వాసి తావూన్ నుండి కాపాడబడుతాడు. ఎందుకనగా అతడు దేవుని రక్షణలో ఉంటాడు. అందుకే మీరు కూడ నిజమైన విశ్వాసులుగా మారండి. తావూన్‌ను గూర్చి దేవుడు చెప్పిన విషయాలను మీరు విన్నారు. అది ఒక ఆగ్రహపు జ్వాల. కావున మీరు ఆ జ్వాల నుండి రక్షించుకొనుడు. నిజాయితితో నన్ను అనుసరించు వ్యక్తి, ద్రోహం చేయని వ్యక్తి, అలసత్వం, నిర్లక్ష్యం వహించని వ్యక్తి, మంచి పనులతో చెడు పనులను కలుపని వ్యక్తి తప్పకుండా కాపాడ బడుతాడు. కాని ఈ మార్గంలో చాలా బద్ధకంతో అడుగులు వేయు వ్యక్తి, నిష్టాపరతను పూర్తిగా అనుసరించని వ్యక్తి, లేక ప్రపంచంలో మునిగిపోయినటు వంటి వ్యక్తి వారికి వారే సమస్యలను కొని తెచ్చుకొను వారగుదురు. అన్ని కోణాల నుండి దేవున్ని పట్ల విధేయతను చూపండి. బైఅత్ చేసిన వారిలో తమను తాము పరిగణించుకొను ప్రతి వ్యక్తి తన ఆధాయంతో ఈ జమాఅత్‌కు సేవచేయు సమయమిది. ఏ వ్యక్తి అయినా ఒక్క పైసా చెల్లించు స్థోమతను కల్గియున్నచో అతడు క్రమం తప్పకుండా ప్రతి నెల ఒక్క పైసాను ఈ జమాఅత్‌కు చెల్లించండి. ఎందుకనగా ఆతిథ్య గృహ ఖర్చులే గాకుండా ధార్మిక నిర్వాహణ ఖర్చులు కూడ పెరిగిపోతున్నాయి. వందల సంఖ్యలో అతిథులు వస్తున్నారు. కాని మన వద్ద తగినంత ధనం లేకపోవడం వలన నేటి వరకు అతిథుల కోసం ఒక ఆతిథ్య గృహాన్ని నిర్మించలేక పోయాము. అదే విధముగా మంచాలు కూడ లేవు. మస్జిద్‌ను కూడ పెంచవలసి ఉన్నది. వ్యతిరేకుల ఆరోపణలను ఖండించుటకు రచనలు, ప్రచురణలు కూడ చాలా తక్కువ స్థాయిలోనే జరుగుచున్నాయి. క్రైస్తవులు 50వేల సంఖ్యలో ప్రతులనే గాకుండా ధార్మిక పత్రికలను కూడ ప్రచురిస్తున్నారు. కాని మనం ప్రతి నెల వెయ్యి ప్రతులను కూడ ప్రచురించలేక పోవుచున్నాము. బైఅత్ చేసిన ప్రతి వ్యక్తి ఈ అంశాలను దృష్టియందుంచుకొని తమ స్థోమత మేరకు సహాయాన్ని అందించాలి. అప్పుడే దేవుడు కూడ వారికి సహాయంను అందించును. గుర్తుకు వచ్చినప్పుడే నగదును పంపిస్తూ చేసే సహాయం కన్న క్రమం తప్పకుండా ప్రతినెల సాధ్యమైనంత మేరకు చేసే చిన్న సహాయమే చాలా గొప్పది. ప్రతి వ్యక్తి యొక్క స్వచ్ఛత వారి సేవల ద్వారానే గుర్తించ బడుతుంది. ఓ ప్రియులారా! ధర్మము మరియు ధార్మిక లక్ష్యయాల కొరకు సేవ చేయు సమయమిది. ఈ అవకాశాన్ని అదృష్టంగా భావించండి. ఇలాంటి అవకాశం మరల ఎన్నడు లభించదు. కావున జకాత్ చెల్లించువారు తప్పకుండా ఇక్కడికి జకాత్‌ను పంపించగలరు. ప్రతి వ్యక్తి తన వృధా ఖర్చులను తగ్గించుకొని, పొదుపుగాబడిన ధనమును దైవ మార్గంలో ఖర్చు చేయండి. ఏది ఏమైనప్పటికి మీ నిజాయితిని నిరూపించుకోండి. ఫలితముగా అనుగ్రహం మరియు పరిశుద్ధ ఆత్మల బహుమతులను కూడపొందగలరు. ఎందుకనగా ఈఅ బహుమతులు ఈ జమాఅత్‌లో చేరునట్టి వారి కొరకే సిద్ధం చేయబడ్డాయి. మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన పరిశుద్ధాత్మ యొక్క కాంతి ఇతర అన్ని కాంతుల కంటే చాలా గొప్పది. పరిశుద్ధాత్మ కొన్ని సందర్భాలలో పావురం రూపంలో బహిర్గతమైనది. మరి కొన్ని సందర్భాలలో కొంత మంది అవతార పురుషులకు, ప్రవక్తలకు ఆవు రూపంలో బహిర్గతమైనది. మరి కొందరికి తాబేలు లేదా చాప రూపంలో బహిర్గతమైనది. పరిపూర్ణ మానవుడు అనగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించనంత వరకు ఆ పరిశుద్ధాత్మ మానవరూపంలో బహిర్గతం కాలేదు. కాని పరిపూర్ణ మానవుడైన ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించగానే పరిశుద్ధాత్మ కూడ మానవరూపంలో బహిర్గతమైనది. పరిశుద్ధాత్మకు అద్భుత శక్తులు న్నందున అది భూమ్యాకాశపు అంచులను తన శక్తులతో నింపడం ద్వారా ఖుర్ఆన్ బోధనలు అన్యారాధన నుండి కాపాడబడినాయి.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒక మహిళ పిల్లి కారణంగా శిక్షించబడింది. ఆ పిల్లిని ఆమే బంధించింది. అందువలన ఆ పిల్లి ఆకలితో చనిపోయింది. ఆమే ఆ పిల్లి కారణంగా నరకంలో పడిపోయింది. హుజూర్ (స) మరల ఇలా తెలిపారు. నీవు దానిని బంధించావు. దేవునికి సర్వం తెలుసు. నీవు దానికి తినిపించలేదు, త్రాపించలేదు, దానిని వదిలి పెట్టలేదు. వదిలినచో అది భూమిపై దొరికిన వాటిని తింటూ ఉండేది. (అని ఆమేను అడిగారు)

■ హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రళయదినమున అల్లాహ్ తాలా ముగ్గురు వ్యక్తులతో మాట్లాడడు. వారి వైపు కనికరంతో చూడడు. వారిలో ఒకరు తన వ్యాపార సామాగ్రిని విక్రయించడం కోసం ఇప్పుడు మీరు ఇచ్చిన దానికంటే ఎక్కువ ధర వచ్చేదని అబద్ధపు ప్రమాణం చేసేవాడు. మరొకరు అసర్ నమాజ్ తరువాత ఇతర ముసల్మానుల సంపదను కాజేయుటకు అబద్ధపు ప్రమాణం చేయువాడు. మరొక వ్యక్తి తనకు అవసరం లేకున్నా నీటిని అడ్డుకట్టవేసి ఆపువాడు. అల్లాహ్ తాలా వారితో ఇలా అంటాడు. ఏ విధముగానైతే నీవు మిగిలిన, అది కూడ నీవు సృష్టించని నీటిని అడ్డుకున్నావో అదే విధముగా నేను కూడ ఈ రోజు నా అనుగ్రహం నీ వరకు చేరకుండా అడ్డుకుంటాను.

**(సహి బుఖారి, సంపుటి 4, కితాబుల్ మసాఖాతు ప్రచురణ 2008 ఖాదియాన్)**

**ఈ సంచికలో ...**

**(1) 28 ఫిబ్రవరి 2025 నాటి జుమా ప్రసంగం ........ పేజి 2లో.**

**(2)సూర్య చంద్ర గ్రహణాలు ...... పేజి 8లో.**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

యుద్ధాలలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శప్రాయమైన నడవడిక ఎలా ఉండేది? అనే అంశాన్ని ఆధారం చేసుకోని ప్రవక్త (స) గారి జీవిత చరిత్రను ప్రస్తావించుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో ఖైబర్ యుద్ధ ప్రస్తావన కొనసాగుతున్నది.

---

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళలను పిలిపించి. నీవు ఈ మాంసంలో విషాన్ని కలిపావా? అని అడిగారు. అందుకు ఆ మహిళ మీకు ఎవరు ఈ విషయాన్ని చెప్పారు? అని ఆశ్చర్యాన్ని వ్యక్తపర్చింది. అప్పుడు దైవ ప్రవక్త (స) నాకు నా చేతిలో ఉన్నటు వంటి ఈ మాంసం ముక్కయే చెప్పింది అని అన్నారు. అందుకు ఆమే అవును నేను విషాన్ని కలిపాను అని అంగీకరించింది.

---

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్య స్థితిలో ఉన్నప్పుడు ఇలా పలికేవారు. ఓ ఆయిషా! ఖైబర్‌లో మాంసం తినడం వలన కల్గిన బాధ నన్ను ఇంకా బాధిస్తునే ఉన్నది. నేటికి కూడ ఆ విషం నా నరాలను కోస్తున్నట్లు గానే అనిపిస్తున్నది.

---

ఖైబర్ కోటలలో నజార్ అనే కోటను జయించినప్పుడు అక్కడ చాలా మందిని ఖైదీలుగా బంధించడం జరిగింది. ఆ ఖైదీలలో హజ్రత్ సఫియా రజి మరియు వారి పిన్నాన్న కుమార్తేలు చాలా మంది ఉన్నారు. కొన్ని గ్రంథాలలో నజార్ కోటకు బదులుగా ఖమూస్ కోట అని పేర్కొనడం జరిగింది.

---

రెండు రోజుల తరువాత ఇన్షా అల్లాహ్ రమజాన్ కూడ ప్రారంభం కాబోవుతున్నది. అల్లాహ్ తాలా ఈ మాసం నుండి పూర్తి స్థాయిలో ప్రయోజనాన్ని పొందే భాగ్యాన్ని కల్పించుగాకా!, ప్రతి ఒక్కరికి ఆమోదించబడే ఉపవాసాలను, దుఆలను చేయు భాగ్యాన్ని కల్పించుగాకా! ఇందు కోసం దుఆలు చేయండి, ప్రయత్నించండి.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 28 ఫిబ్రవరి 2025, ( 28 తబ్లీఘ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

యుద్ధాలలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శప్రాయమైన నడవడిక ఎలా ఉండేది? అనే అంశాన్ని ఆధారం చేసుకోని ప్రవక్త (స) గారి జీవిత చరిత్రను ప్రస్తావించుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో ఖైబర్ యుద్ధ ప్రస్తావన కొనసాగుతున్నది.

ఖైబర్ యుద్ధం తరువాత యూదులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు ఒక కుట్రకు పాల్పడ్డారు. ఇందుకోసం విషంతో కూడిన ఒక మేక మాసంను తినిపించే ప్రయత్నం చేశారు. ఆ వివరాలు ఇలా గలవు. ఖైబర్‌ను జయించడం జరిగింది. ఆపై ఖైబర్ ప్రజలతో ఒప్పందం కూడ చేసుకున్నారు. ఇందుకు కారణం యూదులు చాలా ధారుణంగా పరాజయం పొందిన తరువాత మరొకసారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి కరుణ, దయ గుణాల నుండి ప్రయోజనం పొందారు. ఈ క్రమంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని క్షమించడమే కాకుండా వారిని ఖైబర్‌లోనే ఉండెందకు అనుమతించారు. అందుకు యూదులు ప్రశాంతతో జీవించసాగారు. ఒక రోజు యూదుల సేనాధిపతి అయినా సల్లామ బిన్ మిష్కమ్ భార్య జైనబ్ బిన్త్ హారిస్ దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి కాల్చిన మేక మాంసాన్ని మీకు బహుమానంగా పంపుచున్నాము అని విన్నవించుకున్నది. మరికొన్ని కథనాలలో ఈ కుట్రలో కేవలం ఈ ఒక్క మహిళయే కాకుండా మరికొంత మంది యూద పురుషులు కూడ పాల్గొన్నారని పేర్కొనడం జరిగింది. మొత్తానికి ఆమే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి బహుమతిగా తీసుకవెళ్ళింది. అక్కడ కొంత మంది అనుచరులు కూడ ఉన్నారు. వారిలో ఒకరు బిషర్ బిన్ బరఅ రజి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను సమీపంనకు రమ్మని పిలిచారు. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మేక యొక్క ముందు కాలి భాగపు మాంసం నుండి కొంత మాంసాన్ని భుజించారు. అనుచరులు కూడ భుజించ సాగారు. వెంటనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ఆగండి! ఇందులో విషం కలిసిందని ఈ మాసం ముక్క తెల్పుచున్నది " అని అనుచరులతో అన్నారు. అక్కడే ఉన్నటు వంటి హజ్రత్ బిషర్ బిన్ బరఅ రజి ఇలా తెలిపారు. దైవ ప్రవక్త (స)కు గౌరవ మర్యాదలను ప్రసాదించిన దేవుని ప్రమాణం! నేను భుజించిన మాంసం ముక్క నాకు ఏదోలా అనిపించింది. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి భోజనం ఎక్కడ వృధా అవుతుందో అని నేను మౌనంగానే ఉండిపోయాను. ఆ తరువాత దైవ ప్రవక్త (స) నోటిలోని మాంసపు ముక్కను బయటికి ఉమ్మివేసిన తరువాత హుజూర్ (స) ఆ ముక్కను తినకుండా ఉమ్మివేశారని ఆలోచించి నేను చాలా ఆనందించాను. హజ్రత్ బిషర్ రజి కూర్చున్న చోటు నుండి నిలబడక ముందే వారి శరీరం రంగుమారిపోసాగింది. చివరికి కదలలేని స్థాయికి ఆరోగ్యం చెడిపోయింది. ఆ జబ్బు కారణం గానే చివరికి ఒక సంవత్సర వ్యవధిలోనే వారు మృతి చెందారు. మరికొన్ని కథనాలలో హజ్రత్ బిషర్ బిన్ బరఅ రజి గారు భోజనం చేస్తూ అక్కడి నుండి ప్రక్కకు జరుగక ముందే మృతి చెందినట్లు గలదు. రెండు రకాల కథనాలు ఉన్నాయి. **(సీరతుల్ హలబియ్యా సంపుటి 3, పేజి 79, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఇజా గదరల్ ముష్రికూన బిల్ ముస్లిమీన్ హదీస్ 3169)(అయ్యామ్ ఫీ హయాతురసూలు సల్లల్లాహు అలైహి వసల్లం, ఫారూఖ్, హమాదతు, పేజి 144, దారుస్సలాం, ఖాహిరా)**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళలను పిలిపించి. నీవు ఈ మాంసంలో విషాన్ని కలిపావా? అని అడిగారు. అందుకు ఆ మహిళ మీకు ఎవరు ఈ విషయాన్ని చెప్పారు? అని ఆశ్చర్యాన్ని వ్యక్తపర్చింది. అప్పుడు దైవ ప్రవక్త (స) నాకు నా చేతిలో ఉన్నటు వంటి ఈ మాంసం ముక్కయే చెప్పింది అని అన్నారు. అందుకు ఆమే అవును నేను విషాన్ని కలిపాను అని అంగీకరించింది. అప్పుడు దైవ ప్రవక్త (స) గారు నీవు ఇలా చేయడానికి గల కారణం ఏమిటి? అని అడిగారు. అందుకు ఆ మహిళ మీరు మా జాతి ప్రజలతో వ్యవహరించిన విధానం మీకు తెలియందికాదు. ఒకవేళ మీరు రాజ్యాధిపతి కోసం ఇలా చేస్తున్నచో నా పని ద్వారా మీ నుండి మాకు విముక్తి లభిస్తుంది. ఒకవేళ మీరు నిజానికి ప్రవక్త అయినచో నా ఈ చర్యను గూర్చి మీకు దేవుడు సమాచారం అందిస్తాడు అని ఆలోచించి ఇలా చేశాను అని తెల్పింది. అందుకు దైవ ప్రవక్త (స) ఆ మహిళను వదిలి వేశారు. అనగా క్షమించి వేశారు. దైవ ప్రవక్త (స) ఆ మహిళ చేసిన పనికి ఎలాంటి ప్రతీకారం తీర్చుకోలేదు. మరొక కథనములో ఇలా గలదు. ఇలా చేయమని నీకు ఎవరు చెప్పారు? అని దైవ ప్రవక్త (స) ఆ మహిళను అడిగారు. అందుకు ఆమే మీరు నా తండ్రిని, నా పిన్నాను, నా భర్తను, నా సోదరుడిని (యుద్ధంలో) హత్య చేశారు. (అందుకే ఇలా చేశాను అని సమాధానం ఇచ్చింది)

మరొక కథనము ప్రకారం హజ్రత్ బిషర్ బిన్ బరఅ రజి మృతి చెందిన తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళను చంపివేయని ఆదేశించగా, అనుచరులు ఆ మహిళను చంపివేశారు అని గలదు. ఇలాంటి ఒక కథనము కూడ గలదు.

**(సుబులుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 134-135, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

కాని ముస్లింకు చెందిన కథనములో మాత్రం ఆ మహిళను శిక్షించలేదు అని పేర్కొనడం జరిగింది.

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. ఒక యూద మహిళ విషం కల్పిన మేక మాంసాన్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి తీసుకవచ్చింది. ఆ మాంసంలో నుండి దైవ ప్రవక్త (స) గారు ఒక ముక్కను తీసుకోని తిన్నారు. ఆ తరువాత ఆ మహిళను పిలిపించడం జరిగింది. దైవ ప్రవక్త (స) ఆ మహిళను ఆ మాంసంను గూర్చి అడిగారు. అందుకు ఆ మహిళ నేను మిమ్ములను చంపాలనే ఉద్దేశంతోనే నేను విషం కలిపాను అని సమాధానం ఇచ్చింది. అప్పుడు దైవ ప్రవక్త (స) అల్లాహ్ తాలా అందుకు నీకు శక్తిని ఇవ్వకుండును గాకా! లేదా నా విషయంలో అల్లాహ్ ఇలా నీకు ఎన్నడు సహకరించడు గాకా! అని అన్నారు. కథకుడు ఇలా తెలిపాడు. అనుచరులు దైవ ప్రవక్త (స)తో ఇలాంటి కుట్రకు పాల్పడిన ఈ మహిళను ఎందుకు చంపకూడదు? అని విన్నవించుకున్నారు. అందుకు దైవ ప్రవక్త (స) లేదు, వదిలేయండి అని అన్నారు. కథకుడు మరల ఇలా తెలపారు. ఆ విష ప్రభావం దైవ ప్రవక్త (స) గారి గొంతును అప్పుడప్పుడు బాధించేది.

**(సహి ముస్లిం, కితాబుస్సలాం, బాబుస్సిమ్, అనువాదం సంపుటి 12, పేజి 66, నూర్ ఫౌండేషన్)**

అల్లామా నవవ్వి గారు ముస్లిం (గ్రంథాన్ని) విశ్లేషణ చేస్తూ ఇలా వ్రాసారు. హజ్రత్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళకు మరణ శిక్ష విధించారు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళను హజ్రత్ బిషర్ రజి వారసులకు అప్పగించారు. వారు ఆ మహిళను హతమార్చినారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళకు మరణ శిక్ష విధించారని ముహద్దిస్‌లు కూడ ఏకాభిప్రాయాన్ని కల్గియున్నారు. ఖాజి అయాజ్ గారి ప్రకారం మరణ శిక్ష విధించడం, విధించక పోవడంను గూర్చిన కథనాలను పరిశీలించి చూసినచో ఫలితం ఇలా వెలువడుతుంది. ముందుగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళకు ఎలాంటి శిక్ష విధించలేదు. కాని హజ్రత్ బిషర్ రజి మృతి చెందడం వలన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బిషర్ రజి గారి వారసులకు ఆ మహిళను శిక్షించుటకు అప్పగించారు. కావున వారు ప్రతీకారం ప్రకారం ఆ మహిళను హత్య చేసి ఉండవచ్చును.

**(అల్ మిన్‌హాజు షరఅ సహి ముస్లిం సంపుటి 14, పేజి 1638, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

కాని ఎక్కువశాతం ఆ మహిళను క్షమించినట్లుగానే అవకాశం ఉన్నది. ముస్లిం గ్రంథములోని హదీస్ ద్వార ఈ విషయం స్పష్టమవుతుంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు గారి అభిప్రాయం కూడ ఇలాగే ఉంది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. " ఒక యూద మహిళ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మాంసంలోని ఏ భాగం ఎక్కువ ఇష్టం ? అని అనుచరులను అడిగింది. అందుకు అనుచరులు దైవ ప్రవక్త (స)కు మేక యొక్క మొదటి కాళ్ళ భాగపు మాంసం అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆమే ఒక మేకను కోసి, ఆ మాంసంతో కాబాబులను తయారు చేసి, ఆ మాంసంలో విషం కల్పింది. ప్రత్యేకించి అనుచరులు తెల్పినట్లుగా అనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మేక యొక్క ముందు భాగపు కాలి మాంసం ఇష్టమని తెల్పినందున అందులో కల్పింది. సూర్యాస్తమైన తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదివి తమ గుడారం వద్దకు తిరిగి వచ్చేసరికి అక్కడ ఒక మహిళ ఉండడాన్ని దైవ ప్రవక్త (స) గమనించారు. అందువలన దైవ ప్రవక్త (స) ఆ మహిళ నీకు ఇక్కడ ఏమి పని? అని అడిగారు. అందుకు ఆ మహిళ ఓ అబుల్ ఖాసిం! నేను మీ కోసం ఒక బహుమానం తీసుకవచ్చాను అని సమాధానం ఇచ్చింది. అప్పుడు దైవ ప్రవక్త (స) అనుచరులతో ఆ మహిళ తీసుకవచ్చిన బహుమానంను తీసుకోండి అని అన్నారు. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భోజనం కోసం కూర్చున్నప్పుడు ఈ కాల్చిన మాంసంను కూడ దైవ ప్రవక్త (స) ముందుకు తీసుకవచ్చారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఆ మాంసంలో నుండి ఒక ముక్కను తీసుకోని తిన్నారు. అనుచరులలో ఒకరైన బషీర్ బిన్ బరాఅ బిన్ మఅరూర్ కూడ ఒక ముక్క తీసుకోని తిన్నారు. అనుచరుడి పేరు ఒక్క బహుశా మారిపోయినట్లుఉన్నది. బషీర్ కు బదులు బిషర్ అని ఉండాలి. ఆ తరువాత మిగిలిన అనుచరులు కూడ ఆ మాంసంను తీసుకోవడానికి తమ చేతులను ముందుకు తీసుకవెళ్ళారు. అప్పుడు దైవ ప్రవక్త (స) ఆగండి!. ఇందులో విషయం కలిసి ఉన్నట్లుగా ఈ మాంసం నాకు చెబుతుంది అని అన్నారు. (దీని అర్థం ఆ సమయంలో దైవ వాణి అవతరించినట్లు కాదు. ఇది అరబ్బీల జాతీయ పదం. దీని అర్థమేమనగా, ఆ మాంసంను రుచి చుడగా, అందులో విషం కల్పినట్లుగా తెలుస్తుంది అని అర్థం. ఇలాంటి ఒక సందర్భమును గూర్చియే ఖుర్ఆన్ కరీంలో ఇలా గలదు. హజ్రత్ మూసా అలైహిస్సలాం గారి కాలంకు చెందిన ఘటనలను తెల్పుచూ ఈ గోడ కూలుటకు సిద్ధముగా ఉన్నది అని పేర్కొనడం జరిగింది. దీని అర్థం కేవలం ఆ గోడ కూలిపోవుటకు సిద్ధముగా ఉన్నట్లు కనిపించసాగింది. కావున ఇక్కడ కూడ ఇదే అర్థం వస్తుంది. అనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆ మాంసం తెలుపలేదు. కాని ఆ మాంసంను రుచి చూడడం వలన నాకు తెలిసిపోయింది. అందుకే రెండవ వాక్యం ఈ అర్థమును వివరముగా తెలియజేస్తుంది. ) అప్పుడు బిషర్ రజి ఇలా అన్నారు. మీకు గౌరవాన్ని ప్రసాదించిన దైవ ప్రమాణం! నాకు కూడ ఆ మాంసంలో విషం కల్పినట్లుగా అనిపించింది. నేను ఆ మాంసాన్ని ఉమ్మివేయాలనుకున్నాను. కాని నేను అలా చేసినచో బహుశా మీరు అసంతృప్తిని వ్యక్తపరుస్తారని, మీ భోజనం వదిలివేస్తారని భావించాను. అందుకే మీరు ఆ మాంసంను తినగానే, నేను కూడ మింగినాను అని అన్నారు. వాస్తవానికి అందులో విషం కల్పినట్లుగా నాకు అనిపించింది. పైగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మాంసం ముక్కను తినకుండ ఉన్నచో ఎంత బాగుండునో అని కూడ అనిపించింది. హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజి మాంసంను తిన్నట్లుగా పేర్కొన్నారు. కాని ఇతర కథనాలను చూసినచో మాంసంను తినలేదని, ఉమ్మివేశారని తెలుస్తుంది. మొత్తానికి ఆ తరువాత హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు. " కొంత సమయం తరువాత బిషర్ రజి గారి ఆరోగ్యం క్షీణించసాగింది. కొన్ని కథనాలలో వారు రజి ఖైబర్ ప్రాంతంలోనే మృతి చెందినట్లు గలదు. మరికొన్ని కథనాలలో వారు రజి కొంత కాలం వరకు అనారోగ్యముగా ఉన్నారు. ఆ తరువాత మృతి చెందినారు అని పొందుపర్చడం జరిగింది. ఆ సందర్భములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మాంసంలో నుండి కొంత భాగాన్ని ఒక కుక్క ముందు వేశారు. ఆ కుక్క ఆ మాంసంను తినగానే చనిపోయింది. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళను పిలిపించి, నీవు ఈ మేక మాంసంలో విషాన్ని కలిపావా? అని అడిగారు. అందుకు ఆ మహిళ ఈ విషయాన్ని మీకు ఎవరు చెప్పారు? అని ఆశ్చర్యపోయింది. ఆ సమయంలో దైవ ప్రవక్త (స) చేతిలో ఒక మాంసం ముక్క ఉన్నది. కావున దైవ ప్రవక్త (స) గారు ఈ చేతిలో ఉన్న మాంసం ముక్క నాకు చెప్పింది అని అన్నారు. కావున ఇక విషయం బయటికి వచ్చింది అని ఆ మహిళ అర్థం చేసుకున్నది. కావున తానే విషాన్ని కల్పినట్లుగా అంగీకరించినది. అప్పుడు దైవ ప్రవక్త (స) ఇలాంటి దుశ్చర్యకు పాల్పడాలని నీకు ఎవరు చెప్పారు? అని ప్రశ్నించారు. అందుకు ఆ మహిళ " మీరు మా జాతి ప్రజలతో యుద్ధం చేస్తున్నారు. నా బంధువులు ఈ యుద్ధంలో మరణించారు. కావున మీకు విషం ఇవ్వాలనే ఆలోచన నా మనస్సుకు తట్టింది. ఒకవేళ మీరు అనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రాపంచిక అధికారం కోసం ఈ యుద్ధం చేస్తున్నచో మా ప్రయత్నం ద్వారా మీ నుండి మాకు విముక్తి కల్గుతుంది. ఒకవేళ మీరు నిజంగా దైవ ప్రవక్తయే అయినచో ఈ విషయాన్ని మీకు దేవుడే తెలియ జేస్తాడు " అని భావించాను అని సమాధానం ఇచ్చింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళ మాటల విన్న తరువాత ఆమెను క్షమించి వేశారు. ఆమెకు అందుకు గాను మరణశిక్ష విధించవలసి ఉండెను కాని అలా విధించలేదు. "

**(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 327-329)**

ఇది హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ఆలోచన.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషం వలనే మృతి చెందారు అని చెప్పుకోవడం జరుగుతుంది. ఇది నిజమేనా?. (అని చూసినచో)

సహి బుఖారిలో హజ్రత్ ఆయిషా రజియల్లాహు తాలా అన్‌హా గారు ఇలా పేర్కొన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్య స్థితిలో ఉన్నప్పుడు ఇలా పలికేవారు. ఓ ఆయిషా! ఖైబర్‌లో మాంసం తినడం వలన కల్గిన బాధ నన్ను ఇంకా బాధిస్తునే ఉన్నది. నేటికి కూడ ఆ విషం నా నరాలను కోస్తున్నట్లుగానే అనిపిస్తున్నది. ఈ హదీస్‌ను విశ్లేషిస్తూ కొంత మంది ముస్లిం విశ్లేషకులు మరియు హదీస్ పండితులు " ఖైబర్ యుద్ధ సమయంలో మాంసంలో కల్పిన విష ప్రభావం వలనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. కావున ఈ మృతిని వీరమరణంగా చెప్పుకోవచ్చును, అందువలనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అత్యంత గొప్ప అమరుడిగా పేర్కొనడం జరుగుతుంది." అని పేర్కొన్నారు.

**(దలాయిలే నబువ్వత్, సంపుటి 4, పేజి 264, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఫతహుల్ బారీ, సంపుటి 8, పేజి 166, ఖదీమ్ కుతుబ్ ఖాన కరాచి)(సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ మరజున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం వవఫాతహు హదీస్ 4428)(సహి బుఖారి కితాబుల్ హిబా బాబ్ ఖుబూలులఌ హదియా హదీస్**

**2617)**

నిజానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఇలాంటి మొహమాటం అవసరమే లేదు. ప్రవక్తల స్థానం అమరత్వం, సత్యవంతంల అత్యున్నత స్థాయికి చెంది ఉంటుంది. ఒకవేళ క్షుణ్ణంగా పరిశీలించి చూసినచో ఇలాంటి పదాలను ఆపాదించడం వలన శత్రువులకు నవ్వుకునే అవకాశాన్ని కల్పించడమే అవుతుంది.

ఒకవేళ ఈ వ్యక్తి దేవుని సత్యమైన ప్రవక్త అయినచో అతడు ఈ విష ప్రభావం నుండి కాపాడబడుతాడు అని యూదులు భావించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలతో బయట పడడం వలనే వారు నిజమైన దైవ ప్రవక్త అని యూదులు అర్థం చేసుకున్నారు. వారి దృష్టిలో ఈ ఘటన ఒక అద్భుతముగా నిలిచిపోయింది. కాని కొంత మంది అజ్ఞానవంతులు ఆ విష ప్రభావం వలనే దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించారని అంగీకరిస్తున్నారు. వాస్తవం ఏమిటనగా, దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖచ్చితముగా ఆ విష ప్రభావం వలన మరణించలేదు. అది కేవలం ఒక బాధను తెల్పుకోవడమే. కొన్ని సందర్భాలలో కొన్ని శారీరక బలహీనతలు, గాయాలు, జబ్బులు కొన్ని ప్రత్యేకమైన సమయాలలో లేదా కాలంలో ఏదో ఒక కారణముగా బహిర్గతమవుతాయనే విషయం అందరికి తెలిసినదే. ఒకవేళ వివరాలలోకి వెళ్ళినచో " దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ విషం కల్పిన మాంసం ముక్కను నోటిలో వేసుకున్నారు కాని మింగలేదు " అనే విషయం తెలుస్తుంది. ఆ మాంసం ముక్కను నోటిలో వేసుకున్నందుకే వారి గొంతులోగాని లేదా నాలుకపై గాని గాయమైనట్లు తెలుస్తుంది. కావున భోజనం చేస్తున్నప్పుడు అప్పుడప్పుడు ఆ బాధ కల్గుతూ ఉండేది. ఆ బాధను గూర్చియే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితపు చివరి రోజులలో కూడ ప్రస్తావించారు.

**(ఫతహుల్ బారి, సంపుటి 16, పేజి 303, ఖదీమి కుతుబ్ ఖానా, కరాచి)(సీరతుల్ హలబియ్య సంపుటి 3, పేజి 79, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఖైబర్ యుద్ధ సమయంలో హజ్రత్ సఫియా రజి గారి వివాహ ప్రస్తావన కూడ లభిస్తుంది. ఆ వివరాలను గూర్చి ఇలా లిఖించబడింది. ఖైబర్ కోటలలో నజార్ అనే కోటను జయించినపుడు అక్కడ చాలా మందిని ఖైదీలుగా బంధించడం జరిగింది. ఆ ఖైదీలలో హజ్రత్ సఫియా రజి మరియు వారి పిన్నాన్న కుమార్తెలు చాలా మంది ఉన్నారు. కొన్ని గ్రంథాలలో నజార్ కోటకు బదులుగా ఖమూస్ కోట అని పేర్కొనడం జరిగింది. హజ్రత్ సఫియా రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కతీబా కోటలలోకి చేరుకోవ డానికి ముందే నజార కోటలోని యూదులను ఖైదీలుగా బంధించడం జరిగింది.

**(ఫతహ్ ఖైబర్ ముహమ్మద్ అహ్మద్ బాష్మీల్, పేజి 161, నఫీస్ అకాదమి కరాచి, (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ పేజి 697, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

కినానక అభిప్రాయం ప్రకారం నజార కోట చాలా దృఢమైనది. అందుకే యూదులు ఆ కోటలోనే మహిళలను, పిల్లలను దాచడం జరిగింది.

**(సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 8, పేజి 424, దారుస్సలాం)**

హజ్రత్ సఫియా రజి దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భాగంలోకి రావడం మరియు వారిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం చేసుకోవడం వంటి వివరాలను గూర్చి ఈ విధముగా లిఖించడం జరిగింది. ఖబర్‌లో ఖైదీలందరిని ఏకం చేసినప్పుడు హజ్రత్ దిహయ్య అక్కడికి చేరుకోని ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! ఆ ఖైదీలలో నుండి నాకు ఒక యువతిని ఇవ్వండి అని విన్నవించుకున్నారు. అందుకు దైవ ప్రవక్త (స) ఒక యువతిని తీసుకవెళ్ళుము అని అనుమతించారు. వారు హుయ్యాబిన్ అఖ్తబ్ కుమార్తే అయినా సఫియాను తీసుకున్నారు. అందుకు మరొక అనుచరుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఇలా అన్నాడు. ఓ దైవ ప్రవక్త (స)! మీరు దిహయ్యకు హుయ్య కుమార్తేను ఇచ్చారు. నిజానికి ఆమే బనూ ఖురైజా మరియు బనే నజీర్ తెగల రాజకుమారి. ఆమే మీకు కాకుండా మరెవరికి కూడ సరికారు. అందుకు దైవ ప్రవక్త (స) వారిని పిలుచుకోని రమ్ము అని ఆ అనుచరుడిని పంపారు. ఆ అనుచరుడు వారి ఇరువురిని పిలుచుకొని వచ్చాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ అనుచరుడితో ఈ ఖైదీలలో నీవు ఈ యువతిని కాకుండా మరెవరినైన తీసుకవెళ్ళుము అని అన్నారు. హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఫియా రజిను స్వతంత్రముగా విడిచిపెట్టారు.

మస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌కు చెందిన కథనము ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఫియా రజితో ఇలా అన్నారు. నేను నిన్ను విడిచి పెడుతున్నాను. ఒకవేళ నీవు కోరుకున్నచో నన్ను నీవు వివాహం చేసుకోవచ్చును. లేదా నీవు నీ జాతి ప్రజల వైపు వెళ్ళిపోవచ్చును. ఇలా రెండు అవకాశాలను ఇచ్చారు. అందుకు ఆ యువతి స్వతంత్ర్యమును మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను వివాహం చేసుకొనుటకు సుముఖతను చూపారు. మరొక కథనములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఇస్లాం స్వీకరించమని కోరగా వారు ఇస్లాంను స్వీకరించినట్లుగా పేర్కొనడం జరిగింది.

**(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 4, పేజి 357, హదీస్ 12436, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(సీరతున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం సెలాబి పేజి 280-281, మక్తబ దారుస్సలాం)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ దిహయ్య రజితో ఇలా అన్నారు. మరొక ఖైదిని బానిసగా తీసుకవెళ్ళుము. మరొక కథనము ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి హజ్రత్ సఫియా రజి గారి పిన్నాన్న కుమార్తేను లేదా కినాన బిన్ రబీఅ సోదరిని ఖైదీగా అనుగ్రహించినట్లుగా గలదు. కొన్ని కథనాలలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ దిహయ్య రజికు 7 గురు బానిసలను ఇచ్చినట్లుగా గలదు. హజ్రత్ సఫియా రజిను హజ్రత్ ఉమ్మే సల్మా రజి వద్దకు పంపించడం జరిగింది.

**(అల్ ఇక్తఫా సంపుటి 1, పేజి 187, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)( సీరతున్నబి (స) షుబ్లీ నుఅమాని సంపుటి 1, పేజి 329, మక్తబ ఇస్లామీయా)( అల్ బదాయతు వన్నిహాయతు సంపుటి 6, పేజి 293, ప్రచురణ దారే హిజర్)(నిజాఅల్ ఖారి షరఅ సహి బుఖారి సంపుటి 13, పేజి 106, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఖైబర్‌కు చెందిన అన్ని రకాల వ్యవహారాలను చక్కదిద్దన తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ నుండి బయలుదేరి, 6 మైళ్ళ దూరం ప్రయాణించిన తరువాత ఒకచోట బస చేస్తూ, హజ్రత్ సఫియా రజిను వివాహం చేసుకోవాలని భావించారు. కాని హజ్రత్ సఫియా రజి గారి కోరిక మేరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రయాణాన్ని కొనసాగించారు. ఖైబర్ నుండి సుమారు 12 మైళ్ళ దూరం ప్రయాణించిన తరువాత సహబా అనే ప్రాంతంలో బస చేశారు. హజ్రత్ ఉమ్మే సల్మా రజి హజ్రత్ సఫియా రజిను పెళ్ళి కూతురుగా అలంకరించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఫియా రజితో మొదటి ప్రాంతంలో బస చేయకూడదని ఎందుకు అడ్డుకున్నావు? అని అడుగారు. అందుకు వారు ఇచ్చిన సమాధానం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉన్నతమైన సుగుణాల వలన హజ్రత్ సఫియా రజి గారి మనస్సు పూర్తి స్వచ్ఛతతో ఉన్నట్లు తెలుస్తుంది. వారు ఒక యూద నాయకుడి కుమార్తె, మరొక యూద నాయకుడి భార్య. వారి తండ్రి ఖందకం యుద్ధం తరువాత ముసల్మానుల చేతిలో మరణించాడు. వారి భర్త నిజానికి రెండు నెలల క్రితమే వివాహం అయినప్పటికి కొన్ని రోజుల క్రితమే ఖైబర్ యుద్ధంలో మరణించాడు. వారి పిన్నాన్న మరియు వారి సమీప బంధువులు కూడ మరణించారు. హజ్రత్ సఫియా రజి స్వయముగా ఇలా తెలిపారు. మీ పట్ల నా మనస్సులో తీవ్ర కోపం ఉండేది. కాని మీరు నన్ను మొదటి సారి కలిసినప్పుడు ఎంతో ఆప్యాయతతో, సానుభూతితో పలకరించారు. పదే పదే మీరు నాకు కారణాన్ని చెబుతూ వచ్చారు. అనగా ఓ సఫియా ! మీ తండ్రి అరబ్ మొత్తాన్ని మాకు వ్యతిరేకముగా రెచ్చగొట్టసాగాడు. అతడు ఈ కుట్రకు పాల్పడ్డాడు, ఆ కుట్రకు పాల్పడ్డాడు. చివరికి మేము మమ్ములను కాపాడుకోవడానికి , వారి కుట్రలన్నింటిని భగ్నం చేయడానికి ఈ ఖైబర్‌కు రావలసి వచ్చింది. హజ్రత్ సఫియా రజి మరల ఇలా తెలిపారు. ఈ విషయాన్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చాలా సార్లు, ఎంతో ప్రేమగా, నచ్చజెప్పడానికి ప్రయత్నించారు. ఫలితముగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల నా మనస్సు నిష్కల్మశంగా మారిపోయింది. నేను మొదటి సమావేశం నుండి బయటికి వచ్చే సమయంలోనే నాకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అందరి కంటే ఎక్కువ ప్రియమైన వారిగా అనిపించారు. మరల ఖైబర్ నుండి తిరుగు ప్రయాణం ప్రారంభించినప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి పట్ల ఎంతో మర్యాదగా వ్యవహరించారు. ప్రయాణం ప్రారంభిస్తున్నప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెపై వారిని కూర్చోబెట్టడం కోసం తమ దుప్పటిని పర్చినారు. ఆపై తమ మోకాలిని నేలపై ఉంచగా హజ్రత్ సఫియా రజి దైవ ప్రవక్త (స) మోకాలిపై తమ కాలుపెట్టి ఒంటెపై కూర్చున్నారు. మార్గంలో హజ్రత్ సఫియా రజి నిద్ర వలన కునుకు తీస్తున్నప్పుడు మరియు అంబారీకి తల తగులుతున్నప్పుడు హజ్రత్ సఫియా రజి నొసటి భాగం అంబారీకి తగలకుండ ఉండేందుకు దైవ ప్రవక్త (స) తమ చేతిని అడ్డు పెట్టేవారు. ఎందుకనగా హజ్రత్ సఫియా రజి పవిత్ర సతీమణుల పరిధిలోకి చేరుకున్నారు. అందువలనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ నుండి బయలు దేరుతున్నప్పుడు వారిని తమ వెనకాల ఒంటెపై

కూర్చోబెట్టుకున్నారు. ముసుగు ధరించడం కోసం తమ దుప్పటిని వారిపై కప్పినారు. తద్వారా వారు బానిస కాదని, సతీమణి అని స్పష్టమవుతుంది.

మొత్తానికి 6 మైళ్ళ దూరంలో బస చేయకూడదని అడ్డుకున్న కారణాన్ని గూర్చిన సమాధానం ఈ విధముగా గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉన్నతమైన సుగుణాల వలన హజ్రత్ సఫియా రజికు ఈ ప్రపంచంలో అందరి కంటే ఎక్కువ ప్రియమైన వారు, సానుభూతి పరులుగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కనిపించారు. ఈ కారణం చేతనే హజ్రత్ సఫియా రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విధముగా సమాధానం ఇచ్చారు. మీరు ఖైబర్‌కు చాలా సమీపంలో బస చేయాలనుకున్నారు. నా జాతి ప్రజలు మీకు ఎక్కడ నష్టాన్ని కల్గిస్తారో అని నేను భయపడ్డాను. అందుకే మీరు ఖైబర్‌కు చాలా దూరంగా వెళ్ళిన తరువాత బస చేసినచో బాగుంటుందని భావించాను. యూదుల కుట్రలు, కుతంత్రాలను గూర్చి అనుచరులకు కూడ చాలా అవగాహన ఉన్నది. ఖైబర్‌లో జైనబ్ అనే పేరుగల ఒక మహిళ విషం కల్పిన అహారాన్ని అందించిన ఘటన కూడ కొన్ని రోజుల క్రితమే జరిగింది. అందువలనే తమ ప్రాణ సమానులైన అనుచరులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉండాలనుకోవడం లేదు.

ఇక్కడ అబూ అయ్యూబ్ రజి గారి ప్రస్తావన కూడ గలదు. వారు రాత్రివేళ దైవ ప్రవక్త (స) గుడారమునకు కాపాల కాసారు. వారి అమాయకపు, అభిమానపు ప్రదర్శన దైవ ప్రవక్త (స) వివాహ సందర్భములో కనిపించింది. ఆ ఘటన ఇలా గలదు. రాత్రివేళ గడిచిపోయిన తరువాత దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఉదయం వేళ బయటికి వచ్చి చూడగా అక్కడ హజ్రత్ అబూ అయ్యూబ్ రజి ఖడ్గాన్ని చేత పట్టుకోని దైవ ప్రవక్త (స) గారి గుడారము బయట నలువైపుల నుండి పర్యవేక్షిస్తూ కాపాల కాస్తూ కనిపించారు. ఏం జరిగింది? అని దైవ ప్రవక్త (స) అడుగగా, అందుకు వారు రజి ఓ దైవ ప్రవక్తా (స)! నాకు ఈ యూద నూతన ముస్లిం మహిళ అనగా హజ్రత్ సఫియా రజి విషయంలో కొంత ఆందోళన ఏర్పడింది. ఆమే తండ్రి, భర్త మరియు ఆమే తెగకు చెందిన ప్రజలు హత్య చేయబడ్డారు. పైగా ఆమే ఇప్పుడిప్పుడే ఇస్లాంను స్వీకరించినది. ఆమే ఎక్కడ మీకు హాని తలపెడుతుందో అని భయపడ్డాను. అందుకే నేను ఖడ్గాన్ని చేత పట్టుకోని బయట కాపలా కాస్తున్నాను అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ అబూ అయ్యూబ్ రజి గారి అభిమాన పూరిత ఈ సమాధానం విన్న తరువాత దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కోసం ఈ విధముగా దుఆ చేశారు. ఓ అల్లాహ్! అబూ అయ్యూబ్ ఏవిధముగానైతే నన్ను కాపాడుతూ రాత్రి గడిపాడో అదే విధముగా నీవు కూడ అతనిని కాపాడుము. వారి అసలు పేరు ఖాలిద్ బిన్ జైద్. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత చాలా నెలల వరకు వారికి దైవ ప్రవక్త (స)కు ఆతిథ్యమిచ్చు భాగ్యము లభించింది. హిజ్రి 50వ సంIIలో జరిగిన ఒక యుద్ధంలో వారు వీరమరణం పొందారు. ఇస్తంబుల్‌లో వారి సమాధి ఉన్నది.

మొత్తానికి తదుపరి రోజు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వలీమా విందును ఏర్పాటు చేశారు. ఈ వలీమా విందు కూడ చాలా గొప్పగా, సాధారణముగా ఉన్నది. ఖర్జూర ఫలములు, నెయ్యి, పన్నీరులతో హైస్ అనే అరబి వంటకాన్ని తయారు చేశారు. మూడు రోజుల వరకు బస చేసిన తరువాత అక్కడి నుండి బయలుదేరినారు. హజ్రత్ సఫియా రజికు స్వతంత్ర్యమును కల్పించుటకే వారి హఖ్ మెహర్ (వివాహ శుల్కం)గా నిర్ణయించడమైనది.

హజ్రత్ సఫియా రజి గారి ఒక కలను గూర్చిన ప్రస్తావన కూడ ఇచట గలదు. ఆ కల సత్యనిదర్శనం ఈ వివాహంతో బహిర్గతమవుతుంది. మొత్తానికి కథనములో ఈ విధముగా గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఫియా రజి గారి కన్నుకు సమీపంలో ఒక గాయపు గుర్తును చూసి ఈ గాయానికి గల కారణం ఏమిటి? అని అడిగారు. అందుకు వారు రజి " మీరు ఖైబర్‌కు రావడానికి కొన్ని రోజుల ముందు కొన్ని కథనాల ప్రకారం ఖైబర్‌ను ముట్టడి చేసిన రోజులలోనే ఒక కలను చూశాను. అందులో చంద్రుడు మదీనా వైపు నుండి వచ్చి నా ఒడిలో పడిపోయాడు. నేను ఈ కలను నా భర్త అయినా కినానకు తెలియజేయగా అతడు నీవు మదీనా రాజును అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను వివాహం చేసుకున్నట్లుగా కలను చూస్తావా అని నాచెంపపై గట్టిగా కొట్టాడు " అని సమాధానం ఇచ్చారు.

**(సీరతుల్ హలబియా, సంపుటి 3, పేజి 65, దారుల్ కుతుబుల్ ఇల్మియత్) (సీరత్ ఇబ్నే హిషామ్ పేజి 698, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్) (దాయిరే మాఅరిఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 8, పేజి 423-424, బజమే ఇఖ్బాల్, లాహోర్) (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పేజి 121-123, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(నజాఅల్ ఖారి, షరఅ బుఖారి సంపుటి 13, పేజి 551, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(సీరతున్నబి (స) సెలాబి పుట 281, దారుస్సలాం)(ఇమ్తిఅల్ అస్మా సంపుటి 10, పేజి 56, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

కొన్ని కథనాల దృష్ట్యా చూసినచో ఈ కల చాలా రోజుల క్రింద చూసినట్లుగా, వారి తండ్రి హుయ్యా చెంప దెబ్బ కొట్టినట్లుగా పేర్కొనడం జరిగింది. కాని ఎక్కువ కథనాల దృష్ట్యా చూసినచో వారి భర్తయే వారిని చెంప దెబ్బ కొట్టినట్లుగా తెలుస్తుంది. ఇదే వాస్తవం అని కూడ అనిపిస్తుంది. హజ్రత్ సఫియా రజి గారి అసలు పేరు జైనబ్ . కాని యుద్ధ సంపదను పంచుకోవడానికి ముందే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని తీసుకోని స్వతంత్ర్యమును కల్పించారు కావున ఆ నాటి సాంప్రదాయం ప్రకారం ఎవరైతే యుద్ధ సంపద కంటే ముందు ఏ ఆస్తిని సైనాధికారికి కేటాయించడం జరుగుతుందో అట్టి ఆస్తిని సఫియ్యా లేదా అస్సఫా అని పిలుచుకునేవారు. కావున ఈ కారణం చేత వారి పేరు సఫియాగా మారిపోయింది. హజ్రత్ సఫియా రజి హిజ్రి 50వ సంIIలో హజ్రత్ అమీర్ ముఆవియా రజి కాలంలో మృతి చెందారు. మరియు జన్నతుల్ బఖీలో సమాధి చేయబడ్డారు.

**(సీరతున్నబి, షబ్లీ నుఅమాని, సంపుటి 2, పేజి 709-710, మక్తబ ఇస్లామీయ)(షరఅ జర్కాని సంపుటి 3, పేజి 269, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

హజ్రత్ సఫియా రజి గారి వివాహ విషయంలో కూడ విమర్శకులు ఆరోపణలు చేస్తుంటారు. తమ అలవాటు ప్రకారంగా హజ్రత్ సఫియా రజి వివాహంలో కూడ ఆరోపణలు చేస్తుంటారు. ఇది వారి మూర్ఖత్వానికి మరియు అసూయకు నిదర్శనం. ఉదాII ఇన్‌సైక్లోపీడియా బ్రిటానికాకు చెందిన 9 వ ఎడిషన్‌లో ముహమ్మద్‌అనిజమ్ శీర్షికతో లిఖించబడిన దాని అనువాదం ఈ విధముగా గలదు. ఆ విజయవంతమైన యుద్ధపు చివరి ఘట్టం యూదుల నాయకుడి కుమార్తెతో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం చేసుకోవడంతో ముగిసిపోతుంది. ఆమే తండ్రిని హుయ్యా మరియు భర్త కినాన మరణాలకు కారకుడైన ఇలాంటి వ్యక్తి పట్ల సఫియాకు ఏ మాత్రం అయిష్టత కలుగలేదు. ఒక విమర్శకుడు ఇలా వ్రాస్తున్నాడు. పైగా ఆమే ఎంతో గర్వముగా తనను తాను ఒక నూతన సాంప్రదాయంలో ఇముడింప జేసుకున్నది. ఇంతకంటే గొప్ప వీరత్వాన్ని మరొక జైనబ్ అనే మరొక యూద మహిళ ప్రదర్శించింది. ఆమే తన జాతి ప్రజల మరణాలకు ప్రతీకారంగా విషాన్ని తినిపించడానికి ప్రయత్నించింది. ఈ నేర ప్రయత్నానికి ప్రతిఫలంగా తన ప్రాణాలను కోల్పోయింది. ఆమే ప్రయత్నం విఫలమైనప్పటికి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి రోజులలో అట్టి విషపు ప్రభావానికి గురైనట్లుగా చెప్పుకోవడం జరుగుతుంది. అనగా ఇక్కడ ఆ విమర్శకుడు హజ్రత్ సఫియా రజిను హెచ్చరిస్తూ వ్రాసాడు. ఆమే భర్త, తండ్రి హత్య చేయబడినప్పుడు ఆమే తన ప్రకోపాన్ని ప్రదర్శిస్తూ ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రయత్నించవలసి ఉండెను. కాని ఆమే అలా చేయలేదు. పైగ తన స్వప్రయోజనాలకు ప్రాధాన్యతను ఇస్తూ, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను వివాహం చేసుకున్నది. ఇందుకు భిన్నముగా అతడు విషం ఇచ్చిన యూద మహిళను ప్రశంసించాడు. ఆమే కనీసం ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రయత్నించింది. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్యచేయడానికి ప్రయత్నించింది.

ఈ విమర్శకుడికి ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల తీవ్రమైన ఈర్ష్య, అసూయలు ఉన్నాయి. ఒక వివేక వంతుడు వారి రచనల ద్వారా ఎలాంటి అంశాలను సేకరిస్తారు అనే విషయాన్ని కూడ వారు ఆలోచించడం లేదు. అసూయ అనే విషం వారి రచనలలో ఎంతో స్పష్టముగా కనిపిస్తుంటుంది. ఇలాంటి వారు న్యాయబద్ధముగా వ్యవహరించలేరు.

ఖైబర్‌కు చెందిన యూదులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో భీకరమైన యుద్ధం చేశారు. అయినప్పటికి వారు చాలా ఘోరముగా పరాజయాన్ని పొందారు. ఆ తరువాత వారిపట్ల ఎలా వ్యవహరించాలి?. యుద్ధ చట్టం ప్రకారం నాటి కాలపు లేదా నేటి కాలపు సాంప్రదాయబద్ధ ప్రపంచపు నిబంధనలను చూసిన కూడ ఒకవేళ వారందరిని చంపివేసినా సరైన శిక్షయే అంటారు. వారి బైబిల్ ప్రకారంగా, ఆనాటి చట్టాల ప్రకారంగా, నిబంధనల పరంగా చూసిన కూడ ఇలాంటి శిక్షలు సరైనవనే అంటారు. కాని అట్టి దుష్టులపై విజయాన్ని సాధించిన తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి పట్ల చూపించిన కరుణ, దయ, ఆత్మీయ వ్యవహారాలను గూర్చి వారు ఎన్నడు మాట్లాడరు. అలాంటి వారు ప్రశంసించుతారని ఆశించలేము. అయినా కూడ వారి శాంతియుత ఒప్పందాలను అంగీకరిస్తూ వారందరిని దేశ భహిష్కరణ చేయుటకు అంగీకరించారు. వారిని హత్య చేయకుండా క్షమించివేశారు. ఆ తరువాత మరల యూదులు తమను ఖైబర్‌లోనే ఉండుటకు అనుమతించాలని, ఫలితముగా తాము వ్యవసాయం చేస్తామని,

వచ్చిన పంటలో సగ భాగం తమరికి చెల్లిస్తామని అభ్యర్థించుకోగా, అంతకు మించి వారి అభ్యర్థనను ఆమోదించారు. ఆపై శాంతి, సామరస్యలతో కూడిన మరొక ఒప్పందాన్ని చేసుకున్నారు. కాని ఆ ఒప్పందపు సిరా ఇంకా ఆరకముందే కొంత మంది యూదులు ఒక కుట్ర పన్ని ఒక మహిళ ద్వారా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు విషం తినిపించుటకు ప్రయత్నించారు. పైన తెల్పినట్లుగా ఆ మహిళ తన నేరాన్ని కూడ అంగీకరించింది. నేటి ఆధునిక ప్రపంచపు ఆధునిక వేత్తలు తమకు తాము గొప్ప విధ్యావంతులని భావించేవారు అట్టి దుష్ట మహిళను ఆమే జాతికి నాయకురాలిగా చాటిచెప్పుటకు ప్రయత్నిస్తున్నారు. ఏ మహిళ అయితే సత్యాన్ని గ్రహించి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సుగుణాలను, వ్యవహార శైలిని చూసి ముచ్చటపడి ఇస్లాంను స్వీకరించినదో ఆ మహిళను, పైగా స్వతంత్ర్యం పొందిన తరువాత కూడ, దైవ ప్రవక్త (స) నీవు స్వతంత్రురాలివి అని తెల్పినకూడ ఆ మహిళ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో జీవితాంతం తోడుగా ఉండాలని భావించిన మహిళ పట్ల అనాలోచిత వాక్యలు చేస్తుంటారు. అనగా ఆ సమయంలో వ్యక్తుల స్వతంత్రత, న్యాయం, ధర్మం. నిబంధనలు వంటి వాటినన్నింటిని మర్చి పోయారు. ఇలాగే మరి కొందరు విమర్శకులు ఆరోపణలు చేస్తుంటారు. వారు చాలా చెడుగా అనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఫియా రజి గారి అందంను గూర్చి విన్న తరువాత హజ్రత్ దిహయ్యా రజి నుండి వారిని తీసుకోని వారిని వివాహం చేసుకున్నారు అనే విధముగా ఆరోపణలు చేస్తుంటారు. నిజానికి వారు తమ మానసిక సమతుల్యంను కోల్పోడం వలన మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవన విధానంను అర్థం చేసుకోపోవడం వలనే ఇలాంటి ఆరోపణలు చేస్తుంటారు. వారి హృదయాలు అసూయతో నిండి యున్నాయి. ఒకవేళ వారు న్యాయబద్ధమైన దృష్టితో, స్వచ్ఛమైన మనస్సుతో చూసినట్లైతే ఇలాంటి ఆలోచనలు వారికి వచ్చేవి కావు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి గడిచిన జీవనంను చూసినచో అట్టి జీవనం గురించి పవిత్ర ఖుర్‌ఆన్ ఎంతో అద్భుతముగా ఇలా పేర్కొన్నది.

**ఫఖద్ లబిస్తు ఫీకుం ఉమరన్ మ్మిన్ ఖబ్‌లిహీ అఫలా తఅఖిలూన్ ( యూనుస్:17)**

నేను ఈ ప్రవక్తుత్వ జీవితానికి ముందు కూడ మీ మధ్యలో చాలా కాలం జీవించియున్నాను. అయినా కూడ మీరు విజ్ఞతతో వ్యవహరించరా?. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ యవ్వనపు జీవితాన్ని ఎలా గడిపారో చూడండి!. మధ్యపానం మరియు జూదం వంటి సమావేశాలు సర్వసాధరణమే కాకుండా వాటిలో పాల్గొనడాన్ని ఎంతో గర్వముగా భావించే సమాజం మధ్యలో జీవించారు. వారు తమ యవ్వనపు జీవితాన్ని ఒక వితంతు మహిళను వివాహం చేసుకోని సుమారు 25 సంవత్సరాల వరకు ఆ మహిళతోనే జీవనాన్ని కొనసాగించారు. అత్యంత అందమైన, సుందరమైన యువతులను స్వయముగా ఖురైష్ల నాయకులు ప్రవేశపెట్టిన కూడ దైవ ప్రవక్త (స) వారి కోరికలను తిరస్కరించారు. చరిత్రలో ఈ విషయం పొందుపర్చబడింది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి యవ్వనం, గడిచిన సంవత్సరాల, నెలల జీవితం (నవూజు బిల్లాహ్) దైవ ప్రవక్త (స)కు వివాహాలు చేసుకోని ఆనందించాలనే ఆలోచనలే లేవని చెప్పడానికి నిలువెత్తు నిదర్శనాలు. కాని తరువాత కాలంలో వారు చేసుకున్న వివాహాలకు ఒక ప్రత్యేకత ఉన్నది. అదేమనగా శత్రు జాతులు, తెగల మధ్య పరస్పరం శాంతి, సామరస్యతలతో కూడిన ఒప్పందాలు చేసుకోబడాలని, పరస్పరం ప్రేమ, ఆప్యాయతల అనుబంధాలు నెలకొనాలని, నమ్మక ప్రదమైన సమాజం ఏర్పాడాలనే సంకల్పమే ఆ ప్రత్యేకత. ఇందుకు ఉదా॥ బనూ ముస్తలిఖ్ నాయకుని కుమార్తే జువేరియా, ఖురైష్ల నాయకుని కుమార్తే ఉమ్మే హబీబాల వివాహం ఇందుకు నిదర్శనం.

ఈ విధముగానే ఖైబర్‌ను జయించిన తరువాత ఆ తెగకు చెందిన నాయకుని భార్యను, కుమార్తేను బానిసలుగా బందించి, వారిని ఒక సాధారణ వ్యక్తికి అప్పగించి, వారిని విలువను తగ్గించడం, వారికి అమానం అనిపించే విధముగా వ్యవహరించుటకు బదులుగా ఆధ్యాత్మిక ప్రపంచానికి చక్రవర్తి అయినా దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మదీనా రాజ్యానికి నాయకులై నందున వారు ముందుగా హజ్రత్ సఫియా రజికు స్వతంత్రమును కల్పించారు. వారి గౌరవాన్ని పెంచారు. ఆ తరువాత వారిని తమ జాతి ప్రజల వద్దకు వెళ్ళుటకు అనుమతిని ఇచ్చి వారి స్థాయిని అంతస్థును ఇంకా పెంచారు. మీ బంధువుల వద్దకు వెళ్ళవచ్చును అని అనుమతించారు. ఆ తరువాత వారిని వివాహం చేసుకోని వారికి ఉన్నత స్థాయిని కల్పించారు. అనగా విశ్వాసులందరికి తల్లిగా పిలిపించబడ్డారు. అంతేగాకా వారి జాతి ప్రజలు, తెగవారందరు కూడ గౌరవించబడ్డారు. ఆయా ప్రజలు కూడ గర్వంగా భావించారు. అలా సమాజంలో ఒక శాంతి, సామరస్యలతో కూడిన వాతవరణం నెలకొన్నది. స్కాటిష్ దేశానికి చెందిన విలియం మోంటగ్రి వాట్ అనే విమర్శకుడు తన పుస్తకంలో ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకులైన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి చాలా తీవ్రముగా ఆరోపణలు చేశాడు. అతని పుస్తకం పేరు "ముహమ్మద్ ఎట్ మదీనా". అతనికి ఈర్ష్య ఉన్నప్పటికి అతడు ఆ పుస్తకములో దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వివాహంలను గూర్చి గొప్పగా వ్రాయవలసిన పరిస్థితి ఏర్పడింది. అతడు ఇలా వ్రాసాడు. యూద యువతులైన సఫియా మరియు రిహానతో వివాహం చేసుకోవడంలోని ఆంతర్యం తమ రాజకీయ విస్తరణయై ఉంటుంది. అంతేగాని అందాన్ని చూసి వివాహం చేసుకున్నారు అని వ్రాయలేదు. రాజకీయ ప్రయోజనాల కోసం వివాహం చేసుకున్నారు అని అతడు వ్రాసాడు. ఇక వారి అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వివాహంల విషయానికి వచ్చినచో లేదా వారు వివాహం చేసుకున్న వారి పూర్వాపరాలను చూసినచో అన్నింటిలో రాజకీయ ప్రయోజనాలే కనిపిస్తుంటాయి. కనీసం ఈ మాత్రం అతడు అంగీకరించాడు. ఎలాంటి తప్పుడు భావజాలాన్ని వ్యక్త పర్చలేదు.

**(ఇన్‌సైక్లోపీడియా బ్రిటానికా 9వ ఎడిషన్, సంపుటి 16)(ముహమ్మద్ ఎట్ మదీనా రచయిత మోంటోగ్రోమి వాట్ పేజి 288)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారి ఒక విమర్శకుడైన విలియం ముయూర్ హజ్రత్ సఫియా రజి గారి వివాహం విషయంలో చేసిన ఆరోపణకు సమాధానంను ఇస్తూ ఇలా తెలిపారు. " మిష్టర్ ముయూర్ ఆరోపణలైతే చేశాడు. కాని అతనికి అరబ్ దేశ సాంప్రదాయాలు, కట్టుబాట్ల గురించి ఏమియు తెలియదు. జయించబడిన దేశాలలో శాంతి, భద్రతలను నెలకొల్పడం కోసం, దేశ ప్రజల మధ్య ప్రేమపూర్వక భావజాలంను ఏర్పర్చడం కోసం ఆయా దేశ రాజుల భార్యలను లేదా కుమార్తేలను వివాహం చేసుకునేవారు. ఫలితముగా ప్రజలు మరియు రాజ కుటుంబీకులు కూడ ఇలా ఎలాంటి ఆపద లేదని సంతృప్తిగా ఉండేవారు. ఈ విధానంను అనుసరించే ఖైబర్ ను జయించిన తరువాత యూదులందరు ఆ ప్రాంతంలోనే నివాసం ఉండడానికి ఇష్టపడ్డారు. "

**(ఖుత్బాతే నూర్, పేజి 532)**

హజ్రత్ సఫియా రజి గారి వివాహ విషయంలో మన జీవిత రచయితలు మరియు చరిత్రకారులు కూడ అజాగ్రతగా రచనలు చేశారు. ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేని కథనాలన్నింటిని ఏ మాత్రం పరిశీలించకుండా సేకరిస్తూ పోయారు. ఉదా॥ ఒక కథనము సుమారుగా అన్ని చారిత్రక గ్రంథాలలో లభిస్తుంది. అదేమనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఫియా రజిను ముందుగా దిహయ్యా రజికు అప్పగించారు. కాని తరువాత వారి అందంను గూర్చి విన్న తరువాత మరల హజ్రత్ సఫియా రజిను పిలిపించి వారిని తమ కోసం ప్రత్యేకించు కున్నారు. ఇలాంటి ఆంశం కల్గిన మరొక కథనము కూడ బుఖారిలో మనకు కనిపిస్తుంది. ఆ కథనము ఇలా గలదు. హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. మేము ఖైబర్‌కు చేరుకున్నప్పుడు, అల్లాహ్ తాలా ఖైబర్ కోటలపై విజయాన్ని ప్రసాదించినప్పుడు సఫియా బిన్త్ హుయ్యి బిన్ అఖ్తబ్ యొక్క అందంను గూర్చి దైవ ప్రవక్త (స) ముందు చర్చించడం జరిగింది. వారి వివాహం కొన్ని రోజుల క్రితమే జరిగింది. ఆమే భర్త మరణించాడు. అనగా పెళ్ళి అయిన కొన్ని రోజులకే యుద్ధంలో భర్త చనిపోయాడు. అందువలన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వివాహం చేసుకున్నారు. ఇలాంటి కథనాలపై మానసిక సమతూల్యత కోల్పోయిన వారు ఆరోపణలు చేస్తుంటారు.

ప్రముఖ జీవిత రచయితలు అల్లామా షిబ్లి నూఅమాని ఈ కథనాన్ని గూర్చి ఇలా తెలిపారు. హజ్రత్ సఫియా రజి గురించి కొన్ని హదీస్ గ్రంథాలలో ఈ విధముగా పేర్కొన్నారు. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగా వారిని దిహయ్యా కల్బి గారికి ఇచ్చారు. ఆ తరువాత ఎవరో వారి అందాన్ని గూర్చి పొగడడం వలన మరల వారిని వెనుకకు పిలిపించుకున్నారు. వారికి బదులుగా 7 బానిసలు ఇవ్వడం జరిగింది. ఈ కథనాన్ని వ్యతిరేకులు చాలా ధారుణమైన విధముగా పేర్కొనడం జరిగింది. ఒక కథనములో ఇలాంటి విషయం ఉన్నచో వ్యతిరేకులు ఆ కథనాన్ని ఇంకా ఎంతగా వర్ణించుకుంటూ పోతారో అర్థం చేసుకోవలసిందే. వాస్తవం ఏమటనగా హజ్రత్ సఫియా రజి గారి కథనమును హజ్రత్ అనస్ రజి ఉల్లేఖించినట్లుగా గలదు. కాని హజ్రత్ అనస్ రజి ఇతర కథనాలను చూసినట్లయితే అవి కూడ భిన్నముగా ఉన్నట్లుగా తెలుస్తుంది. హజ్రత్ అనస్ రజి గారి మరొక కథనమును ఇలా పేర్కొన్నాడు. హజ్రత్ సఫియా రజి దిహయ్యా కల్బి రజి భాగంలోకి వచ్చినప్పుడు ప్రజలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఇలా విన్నవించుకున్నారు. ఆమే ఖైబర్ నాయకుడికి చెందిన చాలా గొప్ప గుణవంతురాలైన మహిళ. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాకుండా మరెవరు వారికి సమానులు కారు. ఒకవేళ బుఖారిలో ఉన్నటు వంటి హదీస్ నిజానికి సత్యమైనదే అయినచో అనగా వారి అందచందాలను గూర్చి వర్ణించినట్లుగా ఉన్న హదీస్ దానిని అనుచరుల తరువాత వచ్చిన వారిలో

ఎవరో తన వైపు నుండి కథనమును తెల్పుచూ ఈ పదాలను కలిపి ఉండవచ్చును. ఎందుకనగా ఏ అనుచరుడు కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవ మర్యాధలకు భంగం కల్గించే విధముగా ఎలాంటి పదాలను వాడేవారు కాదు. మొదటి వాక్యము ఒక అనుచరుడు ప్రస్తావించి ఉండవచ్చును. ఆ తరువాత వచ్చిన ప్రజలు ఆ వాక్యానికి మరికొన్ని పధాలను జోడించి ఉండవచ్చును. ఎందుకనగా అనుచరులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వైభవానికి భంగం కల్గించే విధముగా కనీసం అనుమాన స్పధ సంకేతాన్ని కూడ బహిర్గతం అయ్యే విధముగా ఎలాంటి వాక్యలు చేయరు. లేదా తరువాత వచ్చినటు వంటి ప్రజలే తమకు తాముగా హ॥జ్రత్ సఫియా రజి గారి అంద, చందాలను గూర్చి, వారి ఇతర సుగుణాలను గూర్చి, వారి కుటుంబ స్థాయిని గూర్చి ప్రస్తావించి ఉండవచ్చును. కథకుడు ఆ విషయాలను సంక్షిప్త రూపంలో గుర్తుంచుకోని ప్రస్తావించవచ్చును. కాని చాలా ముఖ్యమైన, ప్రాథమికమైన విషయం వైపు జీవిత రచయితలు దృష్టి కేంద్రీకరించడం లేదు. ఆ విషయం ఏమిటనగా, ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేరుకున్నటు వంటి వైభవం, స్థాయి, అంతస్థు ముందు ఇతరులలో ఉన్నటు వంటి సుగుణాలు, ప్రత్యేకతలు ఒక సాధారణమైనవిగానే పరిగణించబడుతాయి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం వివాహం చేసుకోవాలని నిశ్చయించుకోవడానికి కారణం కూడ అక్కడ పేర్కొన్నటు వంటి అంశం కాదు. నిజమైన కారణం దైవాదేశం అవుతుంది. ప్రవక్త (స) గారి ఒక్కొక్క కథలిక, మౌనం అన్నియు దైవాదేశంనకు అనుగుణముగానే ఉంటాయి. ఈ విషయాన్ని స్వయముగా అల్లాహ్ తాలాయే తెలిపాడు. **ఖుల్ ఇన్న స్సలాతి వనుసుకీ వ మహ్యాయ వ మమాతీ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.** (అనామ్:163) అనగా నీవు ఇలా ప్రకటించుము. నా ప్రార్థనలు, నా త్యాగాలు, నా జీవనం, నా మరణం అన్నియు సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్‌కు చెందును. తమ పనులన్నింటిని అల్లాహ్ ప్రీతి కొరకు చేయునట్టి మహెూన్నతుడు, అనుక్షణం దైవం నుండి మార్గదర్శకం పొందునట్టి మహెూన్నతుడు ఇంత పెద్ద నిర్ణయాన్ని స్వయముగా ఎలా తీసుకోగలరు. ఈ వివాహాలన్నియు నిశ్చయముగా అల్లాహ్ తాలా సంకేతాలకు అనుగుణముగానే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేసుకున్నారు. మరియు వాటి ఫలితాలు కూడ ఎంతో శుభప్రదమైన మహత్యములను కల్గియున్నవి.

**(బుఖారి కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వా ఖైబర్, హదీస్ 4211)( సీరతున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం షబ్లీ నూఅమాని సంపుటి 1, పేజి 283, మక్తబ ఇస్లామీయా)(బుఖారి కితాబుస్వలాతు బాబ్ మా యుజ్‌కిరు ఫిల్ ఫకజ్ హదీస్ 371)**

హ॥జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతువస్సలాం గారు తమ ఒక పుస్తకం ఆయినా కమాలాతే ఇస్లాంలో ఈ విధముగా పేర్కొన్నారు. " ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల నిస్సందేహముగా ఉన్నటు వంటి విశ్వాసం ఏమిటనగా వారు (స) ఏ పనినిగాని, ఏ వాక్కును గాని దైవవాణి ప్రమేయం లేకుండా చేసేవారు, పలికేవారు కాదు. ఆ దైవవాణి సంక్షిప్తముగా లేదా వివరణాత్మకముగా, ఆంతరంగికముగా లేదా బాహ్యముగా లేదా స్పష్టముగా లేదా ఉదాహరణలతోనైన ఉండేది. చివరికి దైవ ప్రవక్త (స) గారి వ్యక్తి గత వ్యవహారములలో, సంభాషణలలో, ఏకాంతంలో, కుటుంబీకుల మధ్యలో ఉన్నప్పుడు, అన్నపానియాల విషయంలో, దుస్తువుల విషయంలో సమాజిక వ్యవహారంలో, దినసరి చర్యలలో, ఈ కోణంలోనే అహదీస్‌లలో ప్రస్తావించబడిన అన్ని విషయాలల అన్ని పనులలో, అన్ని మాటలలో తప్పకుండా పవిత్ర ఆత్మ నుండి మార్గదర్శకం లభించేది. ఈ క్రమంలోనే అబూదావూద్ వంటి గ్రంథాలలో ఈ హదీస్ గలదు. మరియు ఇమాం అహ్మద్ కొన్ని మాధ్యమాల ద్వారా" అనగా సాధానాల ద్వారా " అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఇలా ఉల్లేఖించారు. అబ్దుల్లాహ్ ఇలా తెలిపారు. ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి విన్న ప్రతి ఒక్క విషయాన్ని జ్ఞాపకం చేయడం కోసం నేను వ్రాసి పెట్టుకునేవాడిని. కాని ఇలా చేయకూడదని కొందరు నన్ను అడ్డుకున్నారు. ఎందుకనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక మానవుడే. అప్పుడప్పుడు కోపంగా కూడ మాట్లాడవచ్చును కదా అని అన్నారు. అందువలన నేను అలా వ్రాయడం వదిలివేశాను. ఆపై ఈ విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రస్తావించాను. " హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. "అందుకు దైవ ప్రవక్త " సల్లల్లాహు అలైహి వసల్లం " ఇలా తెలిపారు. నా ప్రాణాలు ఎవరి అరచేతిలో ఉన్నవో ఆ దేవుని ప్రమాణం! నా నుండి వెలువడే ప్రతి ఒక్కటి అది మాటే గాని, పనియే గాని అన్నియు అల్లాహ్ తాలా ఆదేశానుసారంగానే వెలువడుతాయి. అలా అయినచో మరి ఈ అహదీస్ గ్రంథాలలోనే కొన్ని విషయాలలో ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి పొరపాట్లు జరిగినట్లు కూడ ప్రస్తావన ఉన్నది కదా?, ఒకవేళ వాక్కులు మరియు వ్యవహారములు అన్నియు దైవవాణి ని అనుసరించే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిర్వహించినచో మరి ఈ తప్పిదాలు ఎందుకు చోటు చేసుకున్నాయి? అనగా ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాటిపై స్థిరముగా ఉండలేదు కదా?. అని ప్రశ్నించినచో " హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " అందుకు సమాధానం ఏమిటనగా, ఆ పొరపాటు కూడ దైవవాణి ప్రభావం నుండి దూరం కాదు. ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలా ఆధీనంలో నుండి ఒక్క క్షణం కూడ బయట ఉండేవారు కాదు. కావున ఈ పొరపాటు కూడ కొన్ని సార్లు ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్‌లో పొరపడినట్లుగా పోలినట్లు ఉండును. తద్వారా ధార్మిక సమస్యలకు పరిష్కార మార్గాలు వెలువడుతాయి. కావున ఇలాగే కొన్ని సార్లు పొరపాట్లు జరుగుతుంటాయి. తద్వారా ధార్మికత కూడ సంపూర్ణతకు చేరుకుంటుంది. కొన్ని సార్లు వాటి వలన చాలా సున్నితమైన అంశాలు కూడ బయటికి వస్తాయి. వారి పొరపాట్లు సాధారణ మానవుల తప్పిదాల వలే ఉండవు. అవికూడ దైవవాణితో అనుసంధానమై ఉంటాయి. ఎందుకనగా అల్లాహ్ తాలా వైపు నుండి ఒక ప్రత్యేక ప్రభావం దైవ ప్రవక్త (స)పై ఆవహించి ఉంటుంది. అది వారిని కొన్ని సార్లు ఇలా చేయుటకు ప్రోత్సహిస్తుంది. ఇందులో కూడ అల్లాహ్ తాలా అనేక మహత్యములను స్థిరపర్చినాడు. కావున మేము ఈ పొరపాట్లను కూడ దైవవాణి నుండి వేరుగా భావించడం లేదు. ఎందుకనగా అది సాధారణమైన అంశం కాదు. నిజానికి అల్లాహ్ తాలా ఆ సమయంలో తన ప్రవక్తను తన ఆధీనంలోకి తీసుకోని సాధారణ మానవుల కొరకు ఒక తేజస్సు ద్వారా తప్పిదము లేదా పొరపాటును కల్గించునట్లు చేయును. ఆ తరువాత వెనువెంటనే దైవవాణి కూడ అవతరించి సమస్య పరిష్కార మార్గమును చూపును. ఏ విధముగానైతే ప్రవహించే నదిని ఒక ప్రయోజనం కోసం డ్యాం ద్వార అడ్డుకోవడం జరుగుతుందో, ఆ తరువాత మరల వదలడం జరుగుతుందో అదే విధముగా అన్నమాట. అంతమాత్రమున ఏ వివేక వంతుడు కూడ ఆ నది ఎండిపోయిందని, లేదా నది నుండి నీటిని ఎవరో తీసుకెళ్ళారని అనలేడు. ఇలాంటి పరిస్థితియే ప్రవక్త పొరపాట్లును సూచిస్తుంది. పవిత్ర ఆత్మ ఎన్నడు కూడ వారినుండి దూరంగా ఉండదు. కాని కొన్ని సార్లుఅల్లాహ్ తాలాయే కొన్ని పరిష్కార మార్గాల కోసం ప్రవక్తల ఆలోచన శక్తిని, మేధస్సును తన ఆధీనంలోకి తీసుకుంటాడు. అప్పుడు ఇలాంటి వాక్కు పరమైన లేదా ఆచరణాత్మకమైన పొరపాట్లు జరుగుతుంటాయి. అలా ఆశించబడిన వివేకత బహిర్గతం అవుతుంది. అప్పుడు మరల దైవవాణి ద్వారం తెరుచుకుంటుంది. పొరపాటును మధ్యలో నుండే దూరం చేయడం జరుగుతుంది. అసలు పొరపాటే జరుగనట్లుగా ఉంటుంది. " హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఇలా ఒక ఉదాహరణను ఇచ్చారు. " హ॥జ్రత్ మసీహ్ ఒక ఇంజీర్ చెట్టు వైపు పరుగెత్తుకుంటూ వెళ్ళారు. ఆ ఫలాన్ని తినడానికి, పవిత్ర ఆత్మ తోడుగానే ఉన్నది. కాని అక్కడ ఇంజీర్ ఫలములు లేవని ఆ ఆత్మ వారికి సమాచారం ఇవ్వలేదు. ఇలాంటివి అప్పుడప్పుడు జరుగుతుంటాయి అని ప్రత ఒక్కరికి తెలుసు. " కావున అప్పుడప్పుడు ఏదైన జరుగవలసి ఉన్నచో జరుగకుండ ఉన్నట్లుగా అనిపిస్తుంది. " కావున మన ప్రియతమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు సుమారు 10 లక్షల వాక్కులు, ఆచరణాత్మక ఆదేశాలలో ఖచ్చితముగా దేవుని తేజస్సు కనిపిస్తుంటుంది. ప్రతి వాక్కులో, ప్రతి కదలికలో, మౌనంలో, సందేశాలలో, కార్యాచరణలలో పవిత్ర ఆత్మ యొక్క తేజస్సు కనిపిస్తూనే ఉంటుంది. అలాంటప్పుడు ఒకటి రెండు విషయాలలో మానవ కల్పితం జరిగినచో వాటి వలన నష్టం ఏమి చోటు చేసుకుంటుంది. నిజానికి మానవుడు పరిశీలించుటకు కూడ కొన్ని సార్లు ఇలా జరుగవచ్చును. ప్రజలు అన్యారాధనకు గురి కాకూడదని కూడ ఇలా చేయవచ్చును. "

(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పేజి 112-116)

కావున ఏదేని హదీస్ లేదా చారిత్రక గ్రంథము లేదా జీవిత రచనలలో ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గురించి పేర్కొనబడిన ఏ కథనమునైన పైన నేను చదివి వినిపించిన ఖుర్‌ఆన్ సూక్తిని అనుసరించి అల్లాహ్ తాలా కొరకే హుజూర్ (స) అలా చేశారని తెల్పినట్లుగా మరియు హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనల ఆధారముగా ఆ అంశాలను పరిశీలించాలి. అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. అంతేగాని ఆరోపణలు చేయకూడదు. విమర్శకుల ఆరోపణలను చూసి మా వద్ద సమాధానం లేదు కదా అని భయపడకూడదు. ఇది ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గౌరవాన్ని కాపాడే అసలు విధానం. అంతేగాని కేవలం నినాదాలు చేయకూడదు.

రెండు రోజుల తరువాత ఇన్షా అల్లాహ్ రమజాన్ కూడ ప్రారంభం కాబోవుతున్నది. అల్లాహ్ తాలా ఈ మాసం నుండి పూర్తి స్థాయిలో ప్రయోజనాన్ని పొందే భాగ్యాన్ని కల్పించుగాకా!, ప్రతి ఒక్కరికి ఆమోదించబడే ఉపవాసాలను, దుఆలను చేయు భాగ్యాన్ని కల్పించుగాకా! ఇందు కోసం దుఆలు చేయండి, ప్రయత్నించండి.

# సూర్య, చంద్ర గ్రహణము మసీహ్ మౌవూద్ ఆగమన చిహ్నములలో ఒక గొప్ప చిహ్నము.

సూర్య, చంద్ర గ్రహణము ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము మేరకు మసీహ్ మౌవూద్ ఆగమన చిహ్నములలో ఒక గొప్ప చిహ్నము. అల్లాహ్ కృపానుసారము తూర్పు, పడమరలో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను బలపరచుటకు సంభవించినది. ఈ విధముగా గ్రహణ సంకేతమునకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి జమాఅత్‌తో ప్రత్యేక సంబంధము గలదు.

నేటి గ్రహణమును హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ చిహ్నముగా పేర్కొనలేము. సంభవించే గ్రహణములు అల్లాహ్ చిహ్నములలో ఒక చిహ్నము. కాని ప్రత్యేకించలేము. ఈ గ్రహణము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరణ చిహ్నముగా సంభవించిన గ్రహణము వైపు మన దృష్టిని తప్పక మరల్చును. నేడు శుక్రవారము. శుక్రవారమునకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో ప్రత్యేక సంబంధము గలదు. మరల ఇది మార్చి నెల. ఇదే నెలలో మూడు రోజుల తర్వాత 23 మార్చి అనగా మసీహ్ మౌవూద్ దినోత్సవము వచ్చును. ప్రకటన కూడ చేసిరి. అనగా ఈ నెల, ఈ రోజు, ఈ గ్రహణము వివిధ రూపములలో జమాఅత్ చరిత్రను గుర్తు చేయును. కనుక గ్రహణ నమాజ్ ఖుత్బా కొరకు వివిధ సూచనలు సేకరించినప్పుడు జుమా ఖుత్బాలో కూడ గ్రహణము గురించి ప్రస్తావించాలని భావించితిని. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సూర్య, చంద్ర గ్రహణము భవిష్యవాణి (వాస్తవానికిది ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి) గురించి వారి (అ) పలు పంక్తులను ప్రవేశపెట్టాలని లేదా ఒకటి రెండు పంక్తులను ప్రవేశపెట్టాలని ఊహించినాను. ఈ గ్రహణమును చూచి జమాఅత్‌లో చేరి, తమ విశ్వాసమును మెరుగుపరుచుకున్న అనుచరుల పలు సంఘటనలను కూడ వినిపింతును.

నేను చెప్పినట్లు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ గ్రహణములకు చాలా ప్రాముఖ్యత నిచ్చిరి. అందుకే వారి జీవితములో ఒక్క సారి గ్రహణము సంభవించినను, దాని గురించి అనేక హదీసులు గలవు. మొదట ఒక్క హదీసును నేను తెలిపెదను.

హ్రజత్ అస్మా రజియల్లాహు అన్‌హా ఇట్లు ఉల్లేఖించిరి. సూర్య గ్రహణము సంభవించినప్పుడు నేను హ్రజత్ ఆయిషా (రజి) వద్దకు రాగా ఆమెను నమాజ్ చదువుచున్నట్లు నేను చూచినాను. ప్రజలకు ఏమైనది ? ఇప్పుడు నిలబడి నమాజ్ చదువుచున్నారని నేనన్నాను. హ్రజత్ ఆయిషా (రజి) ఆకాశము వైపు సంజ్ఞ చేసి సుబ్హానల్లాహ్ అనిరి. ఏదైనా సంకేతము గలదా ? అని నేను ప్రశ్నించినాను. వారు తల వూపి సంజ్ఞతో అవునని అనిరి. అస్మా ఇట్లనిరి. నేను కూడ నిలబడితిని. తుదకు నేను స్పృహ తప్పిపోయినాను. (అనగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివించిన నమాజ్ చాలా సుదీర్ఘమై యుండెను.) నేను స్పృహ తప్పి పోయే స్థితి ఏర్పడినప్పుడు నేను నా తలపై నీరు పోసుకున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ ముగించి అల్లాహ్ స్మరణ, ప్రశంసలో నిమగ్నమైరి. అనతంరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేనింతకు ముందు చూడని ప్రతి వస్తువును ఇక్కడ నిలబడిన స్థితిలో చూచినాను. తుదకు స్వర్గము, అగ్నిని కూడ. దజ్జాల్ మోసము వలె లేదా దానిని పోల్చిన విధముగా మీరు సమాధులలో పరీక్షించబడుదురని నాకు దైవవాణి అందినది.

ఇంకా ఇట్లనిరి. మీలో నుండి ఒక వ్యక్తిని తీసుకొచ్చి ఇట్లు ప్రశ్నించబడును. ఈ వ్యక్తి అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి నీకేమి తెలుసు. విశ్వాసుడు లేదా నమ్మకము గల వాడు (ఈ రెండింటిలో ఏదో ఒక పదము వాడినారని అస్మా తెలిపినారు.) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్త అని అనును. మీరు మా వద్దకు సంకేతములు, మార్గదర్శనము తీసుకొని వచ్చిరి. మేము తమరిని స్వీకరించి, విశ్వసించి, తమరిని అనుసరించినాము. నీవు మధురమైన నిద్రను ఆస్వాదించమని అతనితో అనబడును. నీవు నిశ్చయముగా విశ్వాసివని మాకు తెలుసు. దాంబికుడు లేదా అనుమానము గల వాడు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి వీరు ఎవరో నాకు తెలియదు, వారొక ఒక విషయము చెప్పినట్లు ప్రజలతో నేను విని, నేను కూడ అవునని అన్నానని అనును. *.(సహీ బుఖారి కితాబుల్ కుసూఫి ఫి బాబి సలాతిన్నిసాయి మఅర్రిజాలి హదీస్:1035).*

ఇంకను వారిట్లనిరి. ఇది అల్లాహ్ చిహ్నములలో ఒక చిహ్నము. ఒకరి జీవితము, మరణముతో దీనికి ఎలాంటి సంబంధము లేదు. ఇందులో దుఆ చేయవలెను, పశ్చత్తాపపడవలెను. *(సహీ ముస్లిం కితాబుల్ కుసూఫి వ సలాతిహి బాబ్ జిక్రున్నిదాయి బిసలాతిల్ కుసూఫి హదీస్ : 2117).*

ఇప్పుడు చంద్ర, సూర్య గ్రహణము గురించి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పంక్తిని ప్రవేశపెట్టెదను.

"చిహ్నము తర్వాత చిహ్నము ప్రత్యక్షమగుచున్నను మౌల్వీలు సత్యమును స్వీకరించే వైపు దృష్టి సారించనందుకు నాకు ఆశ్చర్యము కలుగుతుంది. ప్రతి మైదానములో అల్లాహ్ వారికి ఓటమి కలిగించుచున్నాడని కూడ వారు చూడరు. ఏదేని ఒక దైవ బలపరచు సంకేతము వారి పక్షమున కూడ పూర్తి కావాలని వారు ఎంతో ఆశపడుచున్నారు. కాని బలపరిచే బదులు దిన దినము వారి అవమానము, అసఫలము అగుట నిరూపితమగుచున్నది. (అనగా వారి దురదృష్టము, అసఫలము ఋజువగుచున్నది.) కాలజ్ఞానుల ద్వారా వ్యాపించిన వార్తల ప్రకారము వర్తమాన రమజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు మహ్దీ, మసీహ్ ప్రకటితునిగా ఈ ఒక్క వ్యక్తే మైదానములో నిలిచి యున్నాడు, ప్రజలు అతని వైపు మొగ్గు చూపుతారేమోనని మౌల్వీల హృదయములలో అందోళన మొదలయ్యెను. అప్పుడు ఈ సంకేతమును దాచి పెట్టుటకు ప్రథమముగా ఈ రమజాన్‌లో చంద్ర, సూర్య గ్రహణము సంభవించదు, వారి ఇమామ్ మహ్దీ ప్రభవించినప్పుడు సంభవించునని కొందరు ప్రచారము చేయడం మొదలు పెట్టిరి. రమజాన్‌లో చంద్ర, సూర్య గ్రహణము సంభవించిన తర్వాత ఈ చంద్ర, సూర్య గ్రహణము హదీస్ ప్రకారము సంభవించలేదని సాకులు చెప్పిరి. ఎందుకనగా హదీసులలో చద్రునికి మొదటి రాత్రి గ్రహణము, సూర్యునికి మధ్య రాత్రి గ్రహణము సంభవించునని యున్నది." ఇట్లనిరి. "వాస్తవానికి ఈ సూర్య, చంద్ర గ్రహణములో చంద్రునికి 13వ తేదీన రాత్రి గ్రహణము పట్టగా సూర్యునికి 28వ రోజున గ్రహణము పట్టినది. హదీసులో మాసపు మొదటి రాత్రి ఉద్దేశించబడలేదు, ఎందుకనగా మొదటి రాత్రిని **ఖమర్** అనరు. దానిని **హిలాల్** అందురు. హదీసులో **ఖమర్** పదము కాక **హిలాల్** అను పదము తెలుపబడెనని నచ్చజెప్పబడెను. హదీసు భావమేమనగా చంద్రునికి చంద్ర గ్రహణ రాత్రులలోని మొదటి రాత్రి గ్రహణము సంభవించును. అనగా మాసములోని 13వ రాత్రి. సూర్యునికి మధ్య రోజు గ్రహణము సంభవించుననగా సూర్య గ్రహణ తేదీలలోని మధ్య తేదీ 28వ తేదీన గ్రహణము పట్టును. అప్పుడు ఈ అవివేక మౌల్వీలు ఈ వాస్తవమైన భావమును విని తలదించుకొనిరి. అనంతరం హదీసు కథకులలో ఒక వ్యక్తి మంచి వ్యక్తి కాదని నిస్సిగ్గుగా మరో సాకు వెతికిరి. (అనగా హదీసును తెలిపిన వ్యక్తులలో ఒక వ్యక్తి మంచి వాడు కాదు.) హదీసులోని భవిష్యవాణి పూర్తయినందున ఈ ఖచ్చితమైన సంఘటన హదీసు స్వచ్ఛతకు ఒక నిదర్శనమైనది. కనుక సందేహమున ఏర్పడిన విమర్శకు ఎలాంటి స్థానము లేదని సూచించబడెను. అనగా భవిష్యవాణి పూర్తయి అదొక సత్యవంతుని వాక్యమని సాక్ష్యమిచ్చుచున్నది. అతడు సత్యవంతుడు కాదు, అసత్యుడని అనుట స్పష్టమైన విషయములను తిరస్కరించుట అగును. సదా ముహద్దిసుల నియమమేనగా నమ్మకమును సందేహము రద్దు చేయలేదని అందురు. భవిష్యవాణి తన భావన ప్రకారము ఒక మహ్దీ ప్రకటితుని కాలములో పూర్తి

| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**<br>**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***



అగుట ఎవరి నోట ఆ వాక్యములు వెలువడినవో అతడు సత్యమే పలికినాడని నమ్మకము కలిగించుచున్నది. అతని (కథకుని) వ్యవహారములో మాకు అనుమానమున్నదని అనుట ఒక సందేహమే. ఎప్పుడైనా అసత్యుడు కూడ నిజము చెప్పునా. (అనగా అసత్యుడు కూడ ఎప్పుడైనా సత్యము పలుకవచ్చునా) ఇంకా ఈ భవిష్యవాణి మరి కొన్ని విధాలుగా కూడ ఋజువైనది. హనఫీలలోని కొందరు మహానులు దీనిని వ్రాసినారు. కనుక నిరాకరించుట న్యాయము కాదు, మొండితనమగును. ఈ ఆశ్చర్యకర సమాధానములు విని ఈ హదీసు సరియైనదే అని వారు ఒప్పుకొనక తప్పలేదు. అయినను త్వరలోనే ఇమామ్ మహ్దీ ప్రభవించును, ఈ వ్యక్తి (అనగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) వాగ్దత్త ఇమామ్ కాదు, అతడు వేరే, వీరి తర్వాత త్వరలో అవతరించునని వారనిరి. కాని వారి ఈ సమాధానము కూడ పసలేని, నిరాధారమని ఋజువైనది. ఎందుకనగా మరో ఇమామ్ అయినచో హదీసు భావము ప్రకారము శతాబ్దపు ఆరంభములో రావలసియుండెను. కాని శతాబ్దములోని పదిహేను సంవత్సరములు గడిచిపోయినవి. ఎటువంటి ఇమామ్ ఇంత వరకు అవతరించలేదు. ఇప్పుడు వీరి తరపున అంతిమ సమాధానమేమనగా వీరు అవిశ్వాసులు. వీరి పుస్తకములను చూడకుము. వీరితో సమావేశము కాకూడదు. వీరి మాటలు ప్రభావితము చేయును కనుక వీరి మాటలను వినకుము. కాని ఎంత గుణపాఠం పొందవలసిన విషయమిది. ఆకాశము కూడ వారికి విరుద్ధముగా మారినది, భూమి ప్రస్తుత పరిస్థితి కూడ వారికి వ్యతిరేకముగా మారెను. ఇది ఎంత అవమానము. ఒక వైపు ఆకాశము వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చుచున్నది, మరో వైపు శిలువ విజయము వలన భూమి కూడ సాక్ష్యమిచ్చుచున్నది.

*(జరూరతుల్ ఇమామ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 13 పుట 507-509)*

మరో చోట వారిట్లనిరి. "మా కొరకు సూర్య, చంద్ర గ్రహణ సంకేతము ప్రత్యక్ష్యమైనది. వందలాది మంది దానిని తిలకించి మా జమాఅత్‌లో ప్రవేశించినారు. ఈ సూర్య, చంద్ర గ్రహణము వలన మాకు సంతోషము కలుగగా మా వ్యతిరేకులకు అవమానము కలిగినది. మేము మహ్దీగా ప్రకటించిన తర్వాత ఈ సందర్భమున సూర్య, చంద్ర గ్రహణము సంభవించి, అరబ్ దేశములలో దాని నామ రూపాలు బహిర్గతము కాకూడదని వారు ఆశించిరని ప్రమాణము చేసి చెప్పగలరా? వారి కోరికకు విరుద్ధముగా ప్రత్యక్షమైనందుకు నిస్సందేహముగా వారి హృదయములు బాధపడి వుండవచ్చును. ఇందులో తమ అవమానమును చూడవచ్చును.

*(అన్వారుల్ ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 9 పుట 33)*

ఇప్పుడు నేను పలు అనుచరుల సంఘటనలను ప్రస్తావింతును.

హ్రజత్ గులాం ముహమ్మద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లు తెలిపిరి. మా గ్రామములో మొదట బద్రుద్దీన్ నామము గల ఒక మౌల్వీ గారుండేవారు. నేను మౌల్వీ బద్రుద్దీన్ గారి గృహము ముందట నిలిచియుండగా పగలు సూర్య గ్రహణము సంభవించెను. సుబ్‌హానల్లాహ్ మహ్దీ గారి లక్షణములు ప్రత్యక్షమైనవి, వారి ఆగమన సమయము వచ్చినదని మౌల్వీ గారనిరి. అనంతరం కొద్ది కాలము గడిచిన తర్వాత మౌల్వీ గారు అహ్మదీ అయిరి. మౌల్వీ గారు చాలా విధేయులు, సత్యస్వభావికులు, సత్కార్యులై యుండిరి. వారు ఒక సంవత్సరం కష్టపడి తమ తల్లిదండ్రులు, భార్యను అహ్మదియ్య జమాఅత్‌లో చేర్పించిరి.

*(రిజిస్టర్ రివాయాత్ సహాబా ఘైర్ మత్బూఅ సంపుటి 6 పుట 305,306 - కథనము హజ్రత్ మిర్జా గులాం ముహమ్మద్ గారు (రజి) తండ్రి అలీ బఖ్ష్ గారు సక్న ఖాదిర్ఆబాద్ జిల్లా అమృత్సర్)*

లాలియాఁ నివాసి హాఫిజ్ ముహమ్మద్ హయాత్ గారు ఒక వ్యాసము "లాలియాఁలో అహ్మదియ్యత్" వ్రాసిరి. అందులో ఇట్లు వ్రాసిరి. సూర్య, చంద్ర గ్రహణము వలన హృదయములలో శ్రద్ధ కలిగినది. అదే విధముగా క్రీ.శ. 1894లో సూర్య, చంద్ర గ్రహణ సంకేతము పూర్తి అయినందున ఇమామ్ మహ్దీ అవతరించినారు, ప్రళయ దినము సమీపించుచున్నదనే ఆసక్తి ప్రజలలో ఏర్పడినది. ఇప్పుడు ప్రళయ దిన సమయము సమీపించినందున ఏమి జరుగునోనని ప్రజల హృదయాలలో ఆందోళన మొదలైనట్లు కథనము ద్వారా తెలియును. ఆ కాలములో ఈ సంకేతముల ప్రస్తావన అధికముగా జరుగుచుండెను. హాఫిజ్ ముహమ్మద్ లఖూఖె గారు తమ పుస్తకము 'ఇహ్వాలుల్ ఆఖిరహ్' లోని తమ పంజాబీ పద్యములో ఇమామ్ మహ్ది అవతరణ సంకేతములను ప్రస్తావించిరి. ఇటులనే లాలియాఁలోని ఒక పీఠాధిపతి, సూఫి కవి మియాఁ ముహమ్మద్ సిద్దీఖ్ లాలి గారు కూడ తమ పద్యములో ఇవే సంకేతములను ప్రస్తావించి యుండిరి. (అనగా ఈ సంకేతముల గురించి వ్రాసిరి.) పదమూడవ రాత్రి చంద్రునికి, 27వ రోజున సూర్యునికి గ్రహణము సంభవించును. 27 అని వ్రాసినారు. 28న సూర్యునికి అని వ్రాయవలెను. పంజాబీ పద్యపు అనువాదమిది. ఈ సంకేతముల గురించి ఇంటింటా ప్రచారము జరుగుచుండెను. సాధారణ ప్రజలలో వర్తమాన ఇమామ్ కొరకు ఆసక్తి యుండెను. ఈ పరిస్థితులలో మౌలానా తాజ్ మహ్మూద్ గారు, ఇతర పలు సజ్జనులు ఉమ్మడి సలహాతో ఒక బృందమును ఏర్పరచుకొని మహ్ది అలైహిస్సలాంను దర్శించి, వాగ్దత్త మహ్ది గురించి వివిధ కథనములలో ప్రస్తావించబడిన మొత్తం సంకేతములను శ్రద్ధగా పరిశీలించుటకు ఖాదియాన్ ప్రయాణించాలని నిర్ణయించుకొంటిరి. తద్వారా ఆయా సంకేతములు పూర్తి అయినచో బైఅత్ చేయవచ్చును. ఈ బృందములో ఎన్నుకోబడిన మొదటి ముగ్గురి పేర్లు ఇట్లు గలవు. షేఖ్ అమీరుద్దీన్ గారు, మియాఁ సాహెబ్ దీన్ గారు, మియాఁ ముహమ్మద్ యార్ గారు. ఈ బృందము కాలి నడకతోనే ఖాదియాన్‌కు సంకల్పించెను. ఖర్చుల కొరకు అప్పటి నాణెము ప్రకారము కేవలము ఒకటిన్నర రూపాయలే యుండెను. (కొన్ని కథనములలో ఇద్దరు వ్యక్తులతో కూడిన బృందము యుండెను. కేవలము మియాఁ సాహెబ్ దీన్ గారు, షేఖ్ అమీరుద్దీన్ గారు. ఏది ఏమైనప్పటికి వీరిద్దరి వద్ద కేవలము ఒకటిన్నర రూపాయలే యుండెను.) మార్చి నెల. గోధుమ పంటకు సమయమయ్యెను. వీరు కాలినడకనే రోజు పది, పన్నెండు మైళ్ల ప్రయాణము చేసేవారు. ఆకలి అయినప్పుడు వ్యవసాయదారులతో పండిన గోధుమలు తీసుకొని వరిని ఏన్చుకొని భుజించి పూట గడుపుకునే వారు. ఏదేని గ్రామము, నివాసము సమీపములో యున్నచో అక్కడే నిద్రించేవారు. వందలాది మైళ్ల దూరము ప్రయాణించి (ఈ ప్రయాణము సుమారు 150, 175 మైళ్ల దూరముండవచ్చును.) ఈ ఇద్దరు మిత్రులు (కొన్ని కథనముల ప్రకారము ముగ్గురు మిత్రులు) బటాలా సమీపమునకు చేరుకోగా అక్కడ మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గారి శిశువులు అడ్డుపడిరి. వారితో ఖాదియాన్ దారి అడిగిరి. ఖాదియాన్ వెళ్లే ఉద్దేశము వారడిగిరి. ఉద్దేశము తెలుసుకొని ఖాదియాన్ వెళ్లకూడదని వారి శిశువులు నివారించి, నవూజుబిల్లాహ్! మహ్దీగా ప్రకటన చేసిన వ్యక్తి అసత్యుడని వారనిరి. అతడు ఒక్క ప్రకటన కాదు, ఏడు ఏడు ప్రకటనలు చేసినాడు. మీరు ఏ ఏ ప్రకటనను విశ్వసింతురు. కనుక ఇక్కడి నుండే తిరిగిపొమ్ము. ఇది విని షేఖ్ అమీరుద్దీన్ గారిట్లు సమాధానమిచ్చిరి. (నిరక్షరాస్యులు అయినను మంచి సమాధానమిచ్చిరి) అతడు ఏడు విభిన్న ప్రకటనలు చేసినను అతడు సత్యవంతుడే. అతడింకా ప్రకటనలు చేయవలసి యున్నది. తమ స్థోమత ప్రకారము నిదర్శనము వారిట్లు ఇచ్చిరి. ఇక్కడ మీరు ఏడుగురు వ్యక్తులున్నారు. నేను ఒక్కడినే. మీరందరు నాతో పోటీ పడగా అందరిని నేను ఓడించినచో నేను ఒక్కడినా ఏడుగురు వ్యక్తులనా. అనగా ఏడుగురిపై భారమయ్యెను. వర్తమాన ఇమామ్ ప్రపంచములోని వివిధ మతములను ఎదురించవలసి యున్నది. కనుక వారింకా ప్రకటనలు చేయుదురు. అప్పుడు వారందరు అవాక్కయిరి. తర్వాత ఇట్లనిరి. బాబు మీరు మా దారిన పొమ్ము. కాని దారి మాత్రం చూపలేదు.

వారిట్లనిరి. కొంత దూరము ముందుకు మేము వచ్చినాము. ఒక సిక్కు వ్యక్తి చాయె కొట్టు యుండెను. అతడు చాయె మొ॥ చేసెను. బిస్కట్లు అందించెను. షేఖ్‌గారు బటాల్వీ గారి శిశువుల సంఘటన, వ్యవహారము సిక్కుకు చెప్పిరి. అందుకు అతడు విచారము వ్యక్తము చేసెను. అనంతరం ఆ సిక్కు నేను మీకు దారి చూపుతానని అనెను. మీరు తప్పక ఖాదియాన్ పోగలరు. అతడు తన ప్రకటనలో సత్యుడని తెలియుచున్నది. (హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి) మరల ఇట్లనెను. మాకు మిర్జా గారు తెలుసు. ఆ సిక్కు చాలా దూరము వచ్చి నేరుగా

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

ఖదియాన్ వెళ్లే దారి చూపెను. అప్పుడు ఖాదియాన్‌కు తారు రోడ్డు లేకుండెను. వీరిద్దరు మిత్రులు ఖాదియాన్ చేరుకున్నప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్జిద్ ముబారక్‌లో కూర్చొని యుండిరి. సమావేశము జరుగుచుండెను. కొందరు అహ్మదియేతర విద్యావంతులు, పీఠాధిపతులు ఆ సమావేశములో కూర్చొని యుండగా హజ్రత్ అఖ్దస్ సంభాషించుచు వారి ప్రశ్నలకు సమాధానములు ఇచ్చుచు, రచించుచుండిరి. పరోక్షముగా అంశమును హృదయములో ఎవరో అందించుచున్నట్లు ఒక వైపు రచించుచు, కలము నడుపుచు మరో వైపు సమావేశములో కూర్చున్న వారితో సంభాషించుచుండిరి. కలము ఆగేది కాదు. కనుక ఇది కూడ ఒక సంకేతముగా మారెను.

ఈ మిత్రులను హుజూర్‌నకు పరిచయం చేసిరి. షేఖ్ గారిట్లు వేడుకొనిరి. హుజూర్ మేము లాలియాఁ నుండి వచ్చినాము. లాలియాఁ ఎక్కడున్నదని హుజూర్ అడిగిరి. (చాలా మందికి తెలుసు కావచ్చు తెలియని వారికి చెప్పుచున్నాను. లాలియాఁ రబ్వా నుండి ఎనిమిది మైళ్ల దూరములో యున్నది. ఇప్పుడు ఒక పెద్ద పట్టణముగా మారినది. అప్పుడు ఆ కాలములో అక్కడి నుండి వచ్చిరి.) అప్పుడు భేరాకు చెందిన హజ్రత్ హకీమ్ నూరుద్దీన్ గారు ఉపస్థితులై యుండిరి. అందుకే లాలియాఁ వారికి తెలిసియుండెను. హుజూర్ కడానా, లక్‌బార్‌నకు సమీపములో లాలియాఁ యున్నదని వారనిరి. అందుకు హుజూర్ అవునవును, ఆ లక్, లాలి అనిరి. (ఎందుకనగా వారు లాలి పద్యము వినియుండిరి. అందుకే తెలుసు కావచ్చు) హుజూర్ వీరు మా పొరుగు వారని హజ్రత్ హకీమ్ నూరుద్దీన్ గారనిరి. షేఖ్ గారు, సాహెబ్ దీన్ గారు నిరక్షరాస్యులు అయినందున వారిట్లనిరి. హుజూర్ మేము కూడ (పంజాబీలో) వారి పొరుగువారము. అనంతరం మొత్తం ప్రయాణ పరిస్థితులు, సంఘటనలను హుజూర్ ముందు ప్రస్తావించిరి. బటాల్వీ గారి శిశువుల సంఘటన విని హుజూర్ ఇట్లనిరి. చూడుము ఇతడొక నిరక్షరాస్యుడు. ఇతడు ఎటువంటి సమాధానమిచ్చెను. మాట్లాడకుండా చేసెను. ఇతడికి ఎవరు నేర్పించినారు. అల్లాహ్ నేర్పెను. ఈ పదములను హుజూర్ మూడు సార్లు ప్రవచించిరి. మీరు కొన్ని రోజులు మా వద్ద వుండగలరని హుజూర్ వారితో అనిరి.

మూడు రోజుల వరకు వీరు హుజూర్ సమావేశములో పాల్గొనిరి. హుజూర్ వెంట నడకకు కూడ పోయేవారు. లాలియాఁ విద్యావంతులు చెప్పిన సంకేతములను కూడ పరిశీలించిరి. పూర్తి అగుచుండగా తమ కనులతో వాటిని తిలకించిరి. తిరుగు ప్రయాణము కంటే ముందు మస్జిద్‌నకు వచ్చి హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం (తన మహ్దీకి అందించాలని ఆదేశించిరి) సలాం అందించి బైఅత్‌నకు వేడుకొనిరి. బదులుగా ఇంకా కొన్ని రోజులు మా వద్ద వుండగలరని హుజూర్ తెలిపిరి. ఇది విని షేఖ్ గారు కంటతడి పెట్టుకొని తమ పాదములను ముందుకు జరిపి ఇట్లు వేడుకొనిరి. హుజూర్ ఇంత దూరము వలన మా పాదములు వాచిపోయినవి. ఇంత కష్టమును మేము భరించినాము. మేము మిమ్ములను నిజమైన మహ్దీగా గుర్తించినాము. జీవితము సహకరించునో లేదో తెలియదు. కనుక మా బైఅత్ ఆమోదించగలరు. అప్పుడు మస్జిద్ ముబారక్‌లో వారు ప్రత్యక్ష బైఅత్ చేసిరి.

*(మాఖూజ్ అజ్ మాహ్నామా అన్సారుల్లాహ్ రబ్వా జూన్ 1995 పుట 32-34)*

హజ్రత్ ఖాజి అక్బర్ రజియల్లాహు అన్‌హు గారి గురించి అసదుల్లాహ్ ఖురైషీ గారిట్లు వ్రాసిరి. "హజ్రత్ ఖాజి రజియల్లాహు అన్‌హు గారు అహ్మదియ్య జమాఅత్‌లో ప్రవేశించక ముందు అహ్లెహదీస్‌లో యుండిరి. హజ్రత్ మౌల్వీ బుర్హానుద్దీన్ జిహ్లమీ గారితో అనుబంధముండెను. తమ ప్రాంత ఇమామ్‌గా యుండిరి. ఆ ప్రాంత ప్రజల విద్యా, బోధన పనిలో నిమగ్నమైయుండగా సూర్య, చంద్ర గ్రహణ సంకేతము ఆకాశమున ప్రత్యక్షమైనది. ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరణ కాలము సమీపించినందును విషయము వారికి ముందే తెలిసియుండెను. సూర్య, చంద్ర గ్రహణ గొప్ప సంకేతము ప్రత్యక్షమైన విషయము వారి శిశువులు, వ్యక్తులలో ప్రస్తావనకు వచ్చెను. నేను *'ముంగా'* గారి నోట ఈ విషయము విన్నానని వారి మునిమనుమడు బషీర్ అహ్మద్ తెలిపిరి. మేము మౌల్వీ గారితో చదువుచుండగానే సూర్య, చంద్ర గ్రహణ సంకేతము రమజాన్‌లో ప్రత్యక్షమైనది. ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ప్రత్యక్షమైనందున వారిని అన్వేషించవలెనని ఖాజీ గారనిరి. ఆ రోజులలో చార్‌కోట్ నివాసులు వస్తు, సామాగ్రి కొనుగోలు కొరకు జీలమ్ వెళ్లేవారు. ఈ కార్యమును ఖాజీ గారు జీలమ్ వెళ్ళే వారికి అప్పగించిరి. అనగా వారు హజ్రత్ మౌల్వీ బుర్హానుద్దీన్ జిహ్లమీ గారితో సమావేశమై సూర్య, చంద్ర గ్రహణము ప్రత్యక్షమైనందున ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం గురించి మార్గదర్శనము చేయగలరని అడిగి రావలెను. కనుక వారు మౌల్వీ గారితో సమావేశమైరి. హజ్రత్ మౌల్వీ గారు కొన్ని పుస్తకములు ఒక ఉత్తరము హజ్రత్ ఖాజీ గారికి పంపిరి. ఉత్తరము, పుస్తకములు అందకముందే వారొక సత్యస్వప్నము చూచిరి. ఎవరో ఒకరు వారికి మూడు పుస్తకములు చదువుటకు ఇచ్చిరి. వాటిలో మొదటి పుస్తకము చదువుటకు తెరవగా అందులో అసభ్యత నిండియుండెను. అందులో నుండి దుర్వాసన వచ్చు చుండెను. కనుక వారు ఆ పుస్తకమును పారవేసిరి. తర్వాతి రెండు పుస్తకములు తెరవగా వాటి నుండి కాంతి కిరణాలు వెలువడుచుండెను. హజ్రత్ మౌల్వీ బుర్హానుద్దీన్ రజియల్లాహు అన్‌హు గారు పంపిన పుస్తకములు అందగా వారి సత్యస్వప్నము ఇట్లు పూర్తి అయ్యెను. హజ్రత్ మౌల్వీ గారు పంపిన పుస్తకములలో ఒక పుస్తకము హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనల ఖండనలతో కూడినదై యుండెను. మొదట వారు దానినే చదవడం ప్రారంభించిరి. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి బాధాతప్త పదములను చూచి, దానిని చదవడం వదిలి, పార వేసిరి. ఇతర రెండు పుస్తకములు. ఉత్తరము చదివినప్పుడు వాటిని తమ సత్యస్వప్నము ప్రకారము పొందిరి. కనుక మరింత పరిశోధించుటకు సిద్ధమైరి. కనుక మరింత పరిశోధన కొరకు ముగ్గురు సభ్యులను ఖాదియాన్ పంపిరి. ఆ ముగ్గురు సభ్యులు ఖాదియాన్ వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తముపై బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. ఈ బృందము కూడ ఖాదియాన్ చేరుకోగా మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ వారిని నివారించెను. వీరు ముగ్గురు తిరిగి పోయే బదులు ఖాదియాన్ చేరుకొనిరి. అక్కడికి చేరుకొని అల్లాహ్ కృపానుసారము బైఅత్ చేసిరి. ఇక్కడ మరో చెప్పుకోదగ్గ విషయమేమనగా కథనములలో వచ్చినట్లు ప్రతి ఒక్కరితో జరిగినట్లే వీరితో జరిగెను. ఈ బృందము బటాలా చేరుకోగా మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ వారిని అడ్డుకొనిరి. కొంత మర్యాదలు కూడ చేసిరి. మీరు అనవసరముగా అనేక రోజులు ప్రయాణించి బాధలు భరించి ఖాదియాన్ వెళ్లుచున్నారు. మీరు సుదూర ప్రాంతములో యుంటున్నందున మీకీ విషయము తెలియదు. మిర్జా గారి వ్యాపారమంతా బూటకమే. అందుకే మీరు తిరిగి వెళ్లిపోగలరు. మౌల్వీ గారు ఇలా చెప్పడమే కాక నగర శివారు వరకు వచ్చి వదిలి పోయిరి. వారితో విడిపోయిన తర్వాత తిరిగి వెళ్లిపోయే బదులు వీరు ముగ్గురు ఖాదియాన్ చేరుకొనిరి. అక్కడికి చేరుకొని అల్లాహ్ కృపానుసారము బైఅత్ చేసిరి. అనంతరం ఖాజీ గారు మొదట ఉత్తరము ద్వారా బైఅత్ చేసి, తర్వాత ఖాదియాన్ చేరుకొని ప్రత్యక్షముగా బైఅత్ చేయు అదృష్టము పొందిరి.

*(మాఖూజ్ అజ్ తారీఖె అహ్మదియ్య జమ్మూకాశ్మీర్ రచన అసదుల్లాహ్ ఖురైషీ గారు పుట 57-59)*

హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తాత ఖాజీ మౌలా బఖ్ష్ గారు నవా తహ్‌సీల్ జిల్లా జాలంధర్‌లో ప్రముఖ అహ్లె మదీస్ ఉపన్యాసకులుగా యుండిరి. సూర్య, చంద్ర గ్రహణ సంకేతము ప్రత్యక్షమైనప్పుడు వారొక ఖుత్బాలో ఇట్లు స్పష్టముగా తెలిపిరి. పవిత్ర రమజాన్ నెలలో 13, 28వ తేదీలలో చంద్ర గ్రహణము, సూర్య గ్రహణము సంభవించినవి. ఇది ఇమామ్ మహ్దీ అవతరణ సంకేతములలో ఒకటి. కనుక ఇమామ్ మహ్దీ ఎప్పుడు, ఎక్కడి నుండి ప్రత్యక్షమగునో మనము నిరీక్షించవలెను. ఈ ఖుత్బా ఎంతో ప్రభావము చూపెను. (హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తాత) ఖాజీ మౌలా బఖ్ష్ గారు స్వయముగా స్వీకరించే అవకాశము పొందలేదు. కాని వారి పెద్ద కుమారుడు అనగా హజ్రత్ మౌలానా

**అహాదీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671)

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

**అహాదీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి** #Ã TqT, eÇý¿T. (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

అబుల్ అతా జాలంధరి గారి తండ్రి మియాఁ ఇమాముద్దీన్ గారికి ప్రకటనకర్త విషయము తెలియగా కొంత మేరకు చదివి, గ్రహించిన తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను బలపరచి బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి.

(మాఖూజ్ అజ్ మాసపత్రిక అల్‌ఫుర్ఖాన్ అక్టోబర్ 1967. సౌజన్యము మాసపత్రిక అన్సారుల్లాహ్ రబ్వా మే 1994 పుట 84)

హజ్రత్ గులాం అహ్మద్ ముజ్తబా రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లు తెలిపిరి. "క్రీ.శ.1901లో నేను హాంకాంగ్‌లో ఉద్యోగము చేయుచున్నప్పుడు దుర్రె నమీన్‌ను నేను చూచినాను. నవరణకర్త అవతరణ కొరకు కాలము యాచించుచుండెను. విద్యావంతులలో ఏర్పడిన విభేదాల తీరును చూచి ఆయా విభేదముల నుండి ప్రతి వివేకి విసిగిపోయి ఒక సవరణకర్త అన్వేషణలో యుండెను. దుర్రెసమీన్ చూచి ఈ వ్యక్తి సత్యుడైనచో అదృష్టమే లేనిచో ఈ వ్యక్తి అసత్యములో హద్దులు దాటెనని నేనోక నిర్ణయానికి వచ్చియుంటిని. (ఇది ఎంతో గొప్ప పుస్తకము) ఇంతలోనే 'ఇజాల ఔహామ్' ను కూడ నేను దర్శించితిని. కాని హాంకాంగ్‌కు ఎవరు పంపినారో తెలియదు. నేను 'ఇజాల ఔహామ్' ను మొత్తం చదివినాను. ఈ పద్ధతిలోనే నేను 'ఇజాల ఔహామ్' గురించి ఇమామ్ మస్జిద్ హాంకాంగ్‌తో సంభాషించినాను. ఖసీదహ్ నీమతుల్లాహ్ వలియుల్లాహ్ ఫార్సీ ఇమామ్ మస్జిద్ హాంకాంగ్ వద్ద యుండెను. దానిని చదవడంతో మహ్దీ అవతరణ కాలము సమీపములో యున్నదని మాకు చాలా సహాయము లభించెను. నా స్వర్గీయ తండ్రి వఖీహ్‌గా యుండిరి. రమజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు మహ్దీ అలైహిస్సలాం జన్మించినారని నా తండ్రి గారనిరి.

(రిజిస్టర్ రివాయాత్ సహాబా గైర్ మత్బూల సంపుటి 7 పుట 116 - కథనము హజ్రత్ గులాం ముజ్తబా గారు (రజి) సక్న రసూల్‌పూర్ తహసీల్ ఖారియాఁ జిల్లా గుర్దాస్‌పూర్)

మౌలానా ఇబ్రాహీమ్ బఖాపూరి రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి. "ఒక తండ్రి కొడుకులిద్దరు మౌల్వీ అబ్దుల్ జబ్బార్ గారి వద్దకు వెళ్లి ఇమామ్ మహ్దీ అవతరణ కొరకు సూర్య, చంద్ర గ్రహణ ప్రస్తావమున్న హదీసు సరియైనదేనా ? అని ప్రశ్నించిరి. మౌల్వీ గారిట్లు తెలిపిరి. హదీసు సరియైనదే. కాని మీరు మిర్జా గారి ప్రకటన మోసములో చిక్కుకోడూదదు. ఎందుకనగా వారు దీనిని తమ ప్రకటనకు సాక్ష్యముగా ప్రవేశపెట్టుచున్నారు. వాస్తవానికి ఈ హదీసు ప్రకటనకు సాక్ష్యముగా కాక ఇమామ్ మహ్దీ పుట్టుక గురించి గలదు. తండ్రి ఇట్లనెను. మౌల్వీ గారు! నేను మీతో ప్రశ్నించిన విషయమునకు మీరు సమాధానమిచ్చినారు. అది ఎవరిని బలపరచునో అను విషయమిట్లు గలదు. నా జీవితమంతా వాజ్యములలో గడిచినది. నేను దావా చేయనంత వరకు ప్రభుత్వము నన్ను సాక్ష్యము తీసుకరావలెననలేదు. ఇదే పరిస్థితి మిర్జా గారిది. వారి ప్రకటన ముందుగానే యున్నది. ఇప్పుడీ సూర్య, చంద్ర గ్రహణములు వారి ప్రకటనకు సాక్ష్యముగా నిలిచినవి. అందుకు మౌల్వీ గారు మౌనం వహించిరి. తండ్రీ కొడుకులిద్దరు తమ ఇంటికి తిరిగి పోయిరి".

(రిజిస్టర్ రివాయాత్ సహాబా గైర్ మత్బూల సంపుటి 8 పుట 4 - కథనము హజ్రత్ మౌలానా ఇబ్రాహీమ్ గారు బఖాపూరి)

సయ్యద్ నజీర్ హుసేన్ షాహ్ గారిట్లు తెలిపిరి. "సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు నేను నా గృహములోనే యుంటిని. ఇది హజ్రత్ మిర్జా గారి సత్యమునకు నిదర్శనమని మా తండ్రి గారనిరి. ఈ విషయము నన్ను ప్రభావితము చేసినందున నాకు బైఅత్ చేయు అనుగ్రహము కలిగినది".

(రిజిస్టర్ రివాయాత్ సహాబా గైర్ మత్బూల సంపుటి 10 పుట 237 - కథనము హజ్రత్ సయ్యద్ నజీర్ హుసేన్ షాహ్ (రజి) ఘటాలియాఁ, జిల్లా సియాల్కోట్)

అనంతరం స్వీకరించే అనుగ్రహము కూడ లభించినది.

సయ్యద్ జైనుల్ ఆబిదీన్ వలియుల్లాహ్ షాహ్ గారిట్లనిరి. "ఆ కాలములో ముస్లిములు నాశనమైనారను విషయము అందరి నోట వినబడేది. ఇది పదమూడవ శతాబ్ది చివరి కాలము. కనుక హజ్రత్ ఇమామ్ మహ్దీ అవతరించే కాలమిది. వారి తర్వాత హజ్రత్ ఈసా కూడ అవతరింతురు. కనుక ఆ సమయము సమీపించుచున్నది, సూర్య, చంద్ర గ్రహణము కూడ హజ్రత్ మహ్దీ కాలమునకు ప్రత్యేకమైనది. అది సంభవించినది. హజ్రత్ తల్లి గారు ఆ మహ్దీ, ఈసా అవతరణను ఎంతో సంతోషముతో ప్రస్తావించేవారు".

(రిజిస్టర్ రివాయాత్ సహాబా గైర్ మత్బూల సంపుటి 11 పుట 142-143- కథనము హజ్రత్ సయ్యద్ జైనుల్ ఆబిదీన్ వలియుల్లాహ్ షాహ్ (రజి) సక్న సహాలా జిల్లా రావల్పిండి)

ఈ విధముగా మొత్తం కుటుంబమునకు అహ్మదియ్యత్ స్వీకరించే అనుగ్రహము అల్లాహ్ ప్రసాదించెను.

హజ్రత్ మిర్జా అయ్యూబ్ బేగ్ గారిట్లనేవారు. "రమజాన్ నెలలో సూర్య, చంద్ర గ్రహణము సంభవించే భవిష్యవాణి దారె ఖుత్నీ మొ॥ హదీసులలో మహ్దీ సంకేతముగా ప్రస్తావించబడినది. క్రీ.శ. 1894లో రమజాన్ నెలలో మొదట చంద్ర గ్రహణము సంభవించినది. అదే రమజాన్‌లో సూర్య గ్రహణము సంభవించే రోజులు సమీపించినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలిసి ఈ గ్రహణ సంకేతమును తిలకించుటకు, సూర్య గ్రహణ నమాజ్ చదువుటకు సోదరులిద్దరు కలిసి లాహోర్ నుండి రాత్రి 11.00 గం॥లకు బటాలా చేరుకొనిరి. మరుసటి రోజు ఉదయాన్నే సూర్య గ్రహణము సంభవించవలసి యుండెను. (ఈ నవ యువకులకు ఎంత ఆసక్తి యుండెనో చూడగలరు.) తీవ్ర గాలి వీచుచుండెను, మేఘాలు కమ్ముకొని మెరుపులు పడుచుండెను. గాలి వ్యతిరేక దిశలో వీచుచున్నందున కనులలో దుమ్ము పడుచుండెను. (బటాలా నుండి ఖాదియాన్‌కు కాలి నడకన పోవుచుండిరి.) పాదములు కదులుట కష్టమైనది. మెరుపు మెరిచినప్పుడే దారి కనిపించేది. వారి వెంట వారి ప్రాంత మిత్రుడు మౌల్వీ అబ్దుల్ అలీ గారు కూడ యుండిరి. (మొత్తం ముగ్గురుండిరి.) ఏది ఏమైనప్పటికి రాత్రికి రాత్రి ఖాదియాన్ చేరుకోవాలని అందరు సంకల్పించిరి. (అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలిసి సూర్య గ్రహణ నమాజ్ చదవాలని ఆశించిరి.) ముగ్గురు కలిసి దారిలో నిలిచి ఎంతో దుఃఖముతో ఇట్లు దుఆ చేసిరి. భూమ్యాకాశముల అధినేత అయిన ఓ అల్లాహ్! మేము నీ బలహీన దాసులము. నీ మసీహ్‌ను దర్శించుటకు వెళ్లుచున్నాము. మేము కాలినడకన ప్రయాణము చేయుచున్నాము. చలి పెడుతుంది. నీవే మమ్ములను కరుణించి దారిని సులభతరం చేయుము. ఈ వ్యతిరేక (అనగా వ్యతిరేకముగా వీచుచున్న) గాలిని నివారించుము. దుఆలోని తుది పదము ముగియకముందే గాలి దిశ మార్చుకొనెను. గాలి ముందటి నుండి వీచే బదులు వెనుక నుండి వీచడం మొదలైనది. ప్రయాణములో సహకరించినది. (అనగా వెనుక ఎంత వేగముగా వీచినదనగా వారి ప్రయాణము సులభతరమైనది. అడుగులు సులభముగా పడడం మొదలైనవి.) గాలిలో లేచి పోవుచున్నామని అనిపించుచుండెను. కొద్ది సమయములోనే నదీ వరకు చేరుకున్నాము. ఇక్కడ కొన్ని చినుకులు పడడం మొదలైనవి. నదీ సమీపమున ఒక గుడారముండగా అందులోకి వెళ్లినాము. ఆ రోజులలో గుర్దాస్‌పూర్ జిల్లా అధిక రోడ్లపై దోచుకునేవారు. నిప్పు రాజేసి చూడగా గుడారము ఖాళీగా యుండెను. అందులో రెండు మొద్దులు, ఒక ఇటుక పడి యుండెను. ప్రతి ఒక్కరు ఒక్కొక్కటి తల క్రింద పెట్టుకొని నేలపై నిద్రకు ఉపక్రమించిరి. కొద్ది సమయము తర్వాత నిద్ర లేచి చూడగా నక్షత్రములు కనిపించుచుండెను. ఆకాశము స్పష్టముగా యుండి, మబ్బులు, గాలి దుమారము నామారూపాల్లేకుండా పోయెను. వెంటనే బయలు దేరి (రమజాన్ నెల కాబట్టి) సెహ్రీ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గృహములో చేసిరి. ఉదయం హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలిసి గ్రహణ నమాజు చదివిరి. మౌల్వీ ముహమ్మద్ అహ్సన్ అమ్రూహి గారు మస్జిద్ ముబారక్ పైన నమాజ్ చదివించిరి. సుమారు మూడు గం॥ ఈ నమాజ్ మొ॥ (నమాజ్, ఖుత్బా) కార్యములు కొనసాగినవి. అనేక మిత్రులు అద్దములపై దవాతు వేసుకొని గ్రహణము చూడడంలో నిమగ్నమై యుండిరి. ఇంకా అల్ప ఎర్రదనము అద్దముపై మొదలు కాగానే గ్రహణము మొదలైనదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఒకరు తెలిపిరి. వారు ఆ అద్దము తిలకించగా చాలా అల్పముగా కనిపించెను అనగా అప్పుడే గ్రహణము మొదలయ్యెను. ఈ గ్రహణమును మనము చూచినాము కాని ఇంత అల్పముగా వున్నందున ప్రజలు దీనిని తిలకించలేరు, కనుక ఈ గొప్ప సంకేతము సందేహాస్పదమగునని హుజూర్ అనిరి. హుజూర్ అలైహిస్సలాం చాలా సార్లు దానిని ప్రస్తావించిరి. కాని కొద్ది సమయములోనే ఆ సూర్యుని చీకటి అనగా గ్రహణము పెరగసాగెను. తుదకు సూర్యుని అధిక భాగము చీకటిమయమయ్యెను. నేడు మేము స్వప్నములో ఉల్లిగడ్డ చూచినాము. దీని అర్థము దుఃఖము. ఆరంభములో అల్పముగా యున్నందున కొంత బాధ కలిగెను. కాని చివరలో అల్లాహ్ సంతోషము చూపెనని హుజూర్ అనిరి".

(అస్హాబె అహ్మద్ సంపుటి 1 పుట 92-94 కథనము మిర్జా అయ్యూబ్ బేగ్ (రజి) గారు)

మౌల్వీ గులాం రసూల్ గారిట్లనిరి. "క్రీ.శ.1894లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు నేను లాహోర్‌లో మౌల్వీ అబ్దుల్ మన్నాన్ గారితో తిర్మిజీ షరీఫ్ చదువుచుంటిని. విద్యావంతుల ఆందోళన, చింతన నా హృదయమును

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 14 AUG 2025, Issue No - 33

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ప్రభావితము చేసెను. విద్యావంతులు ప్రజలను మభ్యపెట్టుచున్నను ఈ నిజమైన సంకేతమును చూచి ప్రజలు వేగంగా హజ్రత్ అఖ్దస్ వైపు ఆకర్షితులైదురని అంతర్గతంగా భయపడుచుండిరి. హాఫిజ్ ముహమ్మద్ లఖూఖె గారు ఆ రోజులలో మూత్ర పిండములోని రాళ్ళ శస్త్ర చికిత్సకు లాహౌర్ వచ్చియుండిరి. నేను కూడ వారి సేవలో హాజరైనాను. వారిని ప్రజలిట్లడిగిరి. మీరు మీ పుస్తకము "ఇహ్వాలుల్ ఆఖిరహ్"లో ఈ సంకేతమును స్పష్టముగా వ్రాసిరి. ప్రకటనకర్త హజ్రత్ మిర్జా గారున్నారు. ఈ సంకేతమును తనకు సాక్ష్యముగా నిర్ణయించుచున్నారు. మీరీ విషయములో ఏ అభిప్రాయమును అవలంభింతురు ?. వారిట్లనిరి. నేను తీవ్ర అనారోగ్యముతో బాధపడుచున్నాను. కోలుకుకున్న తర్వాత ఏమైనా చెప్పగలను. కాని నా కుమారుడు అబ్దుర్రహ్మాన్ ముహియుద్దీన్ హజ్రత్ మిర్జా గారి వ్యతిరేకత నుండి నివారించుచున్నాను. అల్లాహ్ రహస్యములు విచిత్రముగా నుండును. కాని వారు కోలుకోలేదు. త్వరలోనే మృతి చెందిరి. (రచయిత ఇట్లనిరి) ఈ విషయములతో నేను హజ్రత్ అఖ్దస్ సత్యము గురించి పూర్తి నమ్మకముతో యుంటిని. కాని హదీస్ విద్యను పూర్తి చేసుకొనుటకు అమృత్సర్ వెళ్లియుంటిని. అక్కడ రెండు మూడు సంవత్సరములు యుండి హదీస్ విద్య పూర్తి చేసుకొని దారుల్ అమాన్ వచ్చి హజ్రత్ అఖ్దస్ బైఅత్ చేసే అనుగ్రహము పొందినాను".

(అస్హాబె అహ్మద్ సంపుటి 10 పుట 178 కథనము హజ్రత్ మౌల్వీ గులాం రసూల్ రాజేకి (రజి) గారు)

హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ గారు ఖాదియానీ ఇట్లు తెలిపిరి. "క్రీ.శ.1894 రమజాన్ నెలలో మహ్దీ ఆఖిరుజ్జమాన్ అవతరణ గురించి ప్రఖ్యాత సంకేతము సూర్య, చంద్ర గ్రహణము పూర్తి అయినది. ఆ దృశ్యము నేటికి నా కనుల ముందు గలదు. మా ప్రధానోపాధ్యాయులు మాస్టర్ మౌల్వీ జమాలుద్దీన్ గారు ఈ సంకేతము పూర్తి అయినప్పుడు మహ్దీ ఆఖిరుజ్జమాన్‌ను ఇక అన్వేషించాలని పాఠశాల గది లోపల మొత్తం తరగతిని ఉద్దేశించి (అనగా తరగతి ముందట) ప్రసంగించిన ఆ పదములు నా చెవులలో నేటికి మ్రోగుచున్నవి. వారి రాకకు చెందిన అతి ముఖ్య సంకేతము పూర్తయినందున వారు తప్పక ఒక గుహలో అవతరించి యుండవచ్చును. నేను కూడ తరగతిలో యుంటిని. ఆ గది, స్థానము, బాలుల గుంపు ఇంకా నా కనుల ముందు గలదు. మౌల్వీ గారు కూర్చొని చెప్పిన కుర్చి, హస్తము గట్టిగా కొట్టి ఈ వార్త వినిపించిన ఆ బల్ల దైవాస్థానములో మౌల్వీ గారు సాక్ష్యమిచ్చినారని తప్పక సాక్ష్యమిచ్చును. స్వయముగా ఈ వార్త వినిపించినను స్వీకరించకుండానే తుది శ్వాస విడిచిరి. (భాయి అబ్దుర్రహ్మాన్ గారిట్లనిరి) 'మహ్దీ ఆఖిరుజ్జమాన్' అను పదము నా చెవులకు ఇంకా పరిచయము కాకుండెను. వారొక "గుహలో జన్మించుట', వారి 'ఆవతరణ పెద్ద సంకేతము' ఈ పదములు నా కొరకు మరింత విచిత్రముగా యుండెను. నేను మిడిల్ విద్యార్థిని. స్వభావములో అన్వేషించే అలవాటు యుండెను. సిగ్గు, గౌరవము వలన ఉపాధ్యాయునితో అడగలేక పోయినాను. తుదకు తోటి విద్యార్థులతో ఈ సమస్యకు పరిష్కారము కనుగొన్నాను. వారు కొనసాగుచున్న తమ విశ్వాసము, అభిప్రాయము ప్రకారము విషయమంతా వివరించిరి. నా హృదయములో ఏర్పడిన ప్రభావములు, ఈ కథనములను విని నా ఆధ్యాత్మికతలో పెరుగుదల వచ్చిన విషయములిట్లు గలవు. (8వ తరగతి విద్యార్థి ఆలోచన ఎంత చురకుగా యుండెను చూడగలరు.)

ఒకటి: 13 వందల సం॥ల క్రితం ఒక సంఘటన గురించి తెలుపుట, అది మిత్రులు, శత్రులు అందరికి తెలియుట, నిర్ణీత సమయమున పూర్తి అగుట.

రెండవ విషయము: నాకు ఆలోచన కలిగినదేమనగా ఈ సంఘటన మానవ ప్రయత్న ఫలితము కాదు. మానవ వశములో లేని ఆకాశమునకు చెందినది. మానవుని ఎటువంటి జోక్యము ఇందులో లేదు. మూడవ విషయము: మహ్దీ ఆఖిరుజ్జమాన్ అవిశ్వాసమును దూరము చేయవలసి యుండెను. ఇస్లాంను పెంచుట, ముస్లిం సైన్యమును సిద్ధము చేసి అవిశ్వాసులను ఖడ్గముతో అంతము చేయవలసి యుండెను. ముస్లిముల విజయముల ఆలోచన. నాలుగవ విషయము: దుఆ, దాని వాస్తవికత, దేవుడు దాసుల అభ్యర్థనను వినుట, ఆమోదించుట. ఎందుకనగా ఈ సమాజ సజ్జనులు మహ్దీ ఆఖిరుజ్జమాన్ కొరకు దుఆలే చేసినారు. తుదకు అవి ఆమోదించబడినవి. ఐదవ విషయము: ఈ విషయములు ఇస్లాం సత్యమునకు స్పష్టమైన, గట్టి నిదర్శనములు. ఇస్లాం ధర్మమే అల్లాహ్‌కు ప్రియమైనది, అల్లాహ్ వరకు చేర్చు ధర్మము.

ఈ ఐదు విషయములు సున్నితముగా నా హృదయమును ప్రభావితము చేసినవి. ఈ సంఘటన నా విశ్వాసమునకు ప్రగతి, తాజాదనము అందించగా అధ్యాత్మికతను పెంచెను. నేను మహ్దీ ఆఖిరుజ్జమాన్‌ను పొందుటకు వ్యాకులమైతిని. అతన్ని పొందుటకై నాకు దుఆ చేయు అలవాటైనది. నేను రాత్రి జాగారము, పగలు వ్యాకులమయ్యేవాడిని. పిన్న వయస్కుడైనను మహ్దీ ఆఖిరుజ్జమాన్ అన్వేషణ ఆలోచనలో నేను తెలియకుండానే నిర్మానుష్య భవనములలోకి వెళ్లి అరిచి, అరిచి, అనేక సార్లు విలపించుచు ఆ పవిత్ర ఉనికిని పొందుటకు కోరికలు కోరేవాడిని. (అస్హాబె అహ్మద్ సంపుటి 9 పుట 11-13 కథనము హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ ఖాదియానీ (రజి) గారు) తుదకు అల్లాహ్ దుఆలను ఆమోదించెను, స్వీకరించే అనుగ్రహము పొందిరి. ఇంకా కొన్ని సంఘటనలు గలవు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక అనుచరడు హజ్రత్ షేఖ్ నసీరుద్దీన్ గారు క్రీ.శ.1858లో సికందర్ పూర్, జిల్లా జాలంధర్‌లో జన్మించిరి. ఒక స్వప్నము వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. అహ్లె హదీస్ పక్షమునకు చెందియుండిరి. కాని మనశ్శాంతి లేకుండెను. మస్జిదులలో ఉలమాల ద్వారా భవిష్యవాణీల ప్రఖ్యాత పుస్తకము 'ఇహ్వాలుల్ ఆఖిరహ్' విని, ఇదే కాలములో అతడు రావలసియున్నదని హృదయము సాక్ష్యమిచ్చేది. మరెందుకు రావడం లేదు. ఇదే విధముగా ఒక రోజు మస్జిద్‌లో నమాజ్ చదువుచుండిరి. ఒక మౌల్వీ గారు తన తొడలపై చెయ్యి కొట్టుకుంటూ సూర్య, చంద్ర గ్రహణమును ప్రస్తావించుచు భవిష్యవాణి ప్రకారము గ్రహణము సంభవించినందున ఇప్పుడు ప్రజలు మిర్జా గారిని విశ్వసింతురని అనుచుండిరి. వారి (అనగా షేఖ్ నసీరుద్దీన్ గారి) చెవిలో ఈ విషయము పడగానే మౌల్వీ గారు ఏమంటున్నారు ? అని ఆందోళన మరింత పెరిగినది. భవిష్యవాణి పూర్తి అయినచో చాలా ఆనందకర విషయము. వారు ఎంతో బాధ, దుఃఖముతో ఓ దయామయుడైన అల్లాహ్! నీవే నాకు దారి చూపుమని దుఆ చేయడం మొదలు పెట్టిరి. అల్లాహ్ మార్గదర్శనము చేసెను. వారు స్వప్నములో ఇట్లు చూసిరి. ఒక పెద్ద ఆపద వారిపై దాడి చేయుచుండెను. కాని తుపాకీతో దానిని కాల్చిరి. అది పొగ వలె మాయమయ్యెను. అనంతరం వారొక ఎత్తైన ప్రదేశములోని ఒక మస్జిద్‌లో సామూహిక నమాజ్‌లో చేరిరి. ఈ స్వప్నమును వారొక మౌల్వీ గారితో ప్రస్తావించిరి. మీరు మీ షైతాన్‌ను జయించి, ఒక పవిత్ర జమాఅత్‌లో ప్రవేశింతురని వారు స్వప్నమునకు అర్థము తెలిపిరి. ఇదే క్రమంలో వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి వినిరి. ఖాదియాన్ చేరుకొని తమ స్వప్నము వలె పరిస్థితిని చూచి వెంటనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తమున బైఅత్ చేసిరి. ఈ విధముగా సూర్య, చంద్ర గ్రహణ భవిష్యవాణి, (ఆ మౌల్వీ మాటలు) వారి మార్గదర్శనమునకు ముఖ్య కారణమయ్యెను.

(తారీఖె అహ్మదియ్యత్ జిల్లా రావల్పిండి, రచన ఖ్వాజా మన్జూర్ సాదిఖ్ పుట 163,164)

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz